





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 306 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 12 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :306 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 12 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి



- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్న
- వారిని ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్

వివరాలు 2లో..

# రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం

- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**మన దేశానికి అతి పెద్ద ఆర్థిక వనరు జనాభా అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో జనాభా పడిపోతోందని చెప్పారు. అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. మన దేశ జనాభా 143 కోట్లు కాగా... చైనా జనాభా 130 కోట్లు అని చెప్పారు. అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతం మాత్రమేనని.... 2.1 శాతం ఫర్టిలిటీ రేటు ఉంటేనే రీప్లేస్ మెంట్ ఉంటుందని... లేకపోతే రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బీహార్ లో ఫర్టిలిటీ రేటు 3 శాతంగా ఉందని, ఏపీలో 1.7 శాతానికి చేరుకుందని చెప్పారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని... ఇప్పుడు ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు గౌరవం దక్కుతోందని చంద్రబాబు అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు లేదనే చట్టాన్ని తాను తీసుకొచ్చానని... ఇప్పుడు జనాభా పెరుగుదలను తానే సమర్థిస్తున్నానని చెప్పారు.

రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- ఏపీ వ్యాప్తంగా నిన్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0
- అందరికీ కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఇలాంటి కార్యక్రమాలో విద్యార్థుల భవితకు బంగారు బాట వేయొచ్చని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0' కార్యక్రమం విజయవంతం అయిందని చెబుతూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## ఢిల్లీలో మరోసారి భూకంపం.. పరుగులు పెట్టిన జనం



**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది. శుక్రవారం(జూలై11) ఢిల్లీ –ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝుజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (NCS) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనానాలను భయభ్రాంతులకు గురి చేసింది. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝుజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝుజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

- నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును పెంచిన ట్రంప్ ప్రభుత్వం
- రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు
- యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాలి



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్–ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది.

వివరాలు 2లో..

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే

- చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత
- తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి
- అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:**సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటు న్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామాజిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు 2లో..

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్




- వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్
- హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు
- హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందీ దేశ భాష అని వెల్లడి
- హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి

- సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్న పయ్యావుల
- ఐటీ ప్రొఫెషనల్స్ తో బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపణ
- బుగ్గన బుర్రకథలు ఆపాలని హితవు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి సంబం ధించి సిట్ దర్యాప్తులో సంచలన విషయా లు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో ఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపిం చారు. యావత్ దేశం నివ్వెరపోయేలా లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఉదయ్ భాస్కర్ రెడ్డి దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టాడని... ఆయనపై కేసులు పెట్టి తీరతామని అన్నారు. బంగారుపాళ్యంలో

వివరాలు 2లో..

## టీడీపీ వాళ్లేమో ఒక్కొకరిని కంటారు..

### అందరికీ ఇష్టం వచ్చినట్లు కనమని చెబుతారు




**పెన్ పవర్ డెస్క్:**జనాభా నిర్వహణ గురించి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. గతంలో జనాభా నియంత్రణను పెద్దఎత్తున ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ముగ్గురికంటే ఎక్కువమంది పిల్లలను కంటేనే నిజమైన దేశభక్తి అంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించిన వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని తనదైన స్టైల్ లో కౌంటర్ ఇచ్చారు. టీడీపీ వాళ్లేమో ఒకరిని కంటారు.. అందరికీ ఇష్టం వచ్చినట్లు

వివరాలు 2లో..

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

### రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

- ఢిల్లీకి వచ్చిన సిద్ధరామయ్యకు దొరకని రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్
- సొంత పార్టీ నేత, సీఎంను అవమానించారని బీజేపీ విమర్శలు
- గాంధీ కుటుంబం కర్ణాటక కాంగ్రెస్ నేతలను గతంలోనూ అవమానించిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**సొంత పార్టీకి చెందిన ముఖ్య మంత్రి సిద్ధరామ య్య ఢిల్లీకి వచ్చి అపాయిం ట్‌మెంట్ కోరితే కలవ కుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకా లంగా అధికార

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ట్విస్ట్... విచారణకు హాజరైన రజత్ భార్గవ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈరోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసును విచారిస్తున్న సిట్ అధికారుల నుంచి నోటీసులు అందుకున్న నాటి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, మాజీ ఐఏఎస్ రజత్ భార్గవ విచారణకు హాజరయ్యారు. తనతో పాటు తన హెల్త్ కండిషన్ కు సంబంధించిన మెడికల్ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకున్నారు.మరోవైపు, ఈనాటి సిట్ విచారణకు హాజరుకాలేనని ఉదయం ఆయన విచారణాధికారులకు సమాచారం పంపించారు. తన ఆరోగ్యం బాగోలేదని తెలిపారు. అయినప్పటికీ విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని సిట్ స్పష్టం చేయడంతో ఆయన విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే సిట్ అధికారులు ఈ కేసులో పలువురిని విచారించి, అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

- సిట్ విచారణకు హాజరైన మాజీ ఐఏఎస్ రజత్ భార్గవ
- విచారణకు హాజరుకాలేనని ఉదయం సమాచారం పంపిన వైనం
- తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేసిన సిట్ అధికారులు

## ఎడిటర్ వ్యూ

### జగన్ ఆ హామీ ఇస్తేనే మళ్లీ గెలుపట.. లేకుంటే క్యాడర్, లీడర్ వెనకడుగే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటానని ముందు చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే నేతల్లో కాస్త ధైర్యం కలుగుతుంది. 2019 ఎన్నికల్లో తొలి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఆయన ఓటమికి కారణాలయ్యాయి. అందుకే గతంలో తీసుకున్న నిర్ణయాలు మళ్లీ అధికారంలోకి వస్తే అమలుచేయబోనన్నహామీ జగన్ నుంచి స్పష్టంగా రావాల్సి ఉంటుంది. అప్పటి వరకూ కార్యకర్తలు, లీడర్లు వచ్చినప్పటికీ ఇంకా రెట్టించిన ఉత్సాహంతో మాత్రం పనిచేయరు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను కూడా ఐదేళ్ల పాటు ఇబ్బంది పెట్టాయి.

**కనెక్షన్ కట్ చేసి...**

ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశాడు. అసలు ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య సంబంధం లేకుండా జగన్ తానే ఒంటిచేత్తో రాష్ట్రాన్ని నడిపించాలన్న బిల్డప్ ఇచ్చేశాడు. బటన్ నొక్కుతున్నాను కదా? ఈవీఎంలో కూడా ఫ్యాన్ పై నొక్కుతారని భ్రమించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పుడువైసీపీ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కేవలం వారు మనసులో దాచుకోవడం లేదు. వచ్చే ఎన్నికల తర్వాత జగన్ తన తీరును మార్చుకోవాలని కూడా నేతలు సూచిస్తున్నారంటే నేతలు ఏ మాత్రం హర్ట్ అయ్యారో వేరే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి.

**వాలంటీర్ల వ్యవస్థను...**

జగన్ వాలంటీర్ల వ్యవస్థను దూరం పెట్టాలని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. తాను కూడా ఈ విషయాన్ని జగన్ కు ఎప్పుడో చెప్పానంటూ ఆయన అన్నారు. అంటే వాలంటీర్ల వ్యవస్థ పార్టీని ఎంత డ్యామేజీ చేసిందో జగన్ కు ఈ పాటికి అర్థమయి ఉండాలి. కార్యకర్తలకు పనులు అప్పజెప్పాల్సిన జగన్ వాలంటీర్లను తీసుకుని వారి నెత్తిపై పెట్టడంతో ఇటు కార్యకర్తలు, అటు ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. ప్రజలకు కూడా అసలు వైసీపీ నేతలను సంప్రదించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో స్థానిక నాయకత్వానికి, ప్రజలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. ఈ కారణంగానే గత ఎన్నికల్లో ప్రజల వద్దకు వాలంటీర్లు వెళ్లలేదు. కార్యకర్తలు వెళ్లలేదు. ఫలితంగా పదకొండు సీట్లకే పరిమితమవ్వాల్సి వచ్చింది.

**మద్యం దుకాణాల విషయంలోనూ...**

ఇక మద్యం దుకాణాల విషయంలోనూ జగన్ ది తప్పుడు నిర్ణయమేనని వైసీపీనేతలు బాహాటంగా చెబుతున్నారు. ఎప్పుడూ లేనిది చరిత్రలో తొలిసారి ప్రభుత్వం మద్యం దుకాణాలను నిర్వహించడమేంటని, ఆ దుకాణాలు ఉంటే వేలంలో తాము సాధించుకుని పదో పరకో సంపాదించుకునే అవకాశాన్ని కూడా జగన్ పోగొట్టారని ద్వితీయ శ్రేణి నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ అధికారంలోకి రావడానికి తమ జేబు నుంచి డబ్బులు తీసి ఖర్చు పెట్టుకున్నా తర్వాత ఐదేళ్ల పాటు సంపాదించుకునే మార్గం లేక ఆర్థికంగా నష్టపోయామన్న ఆవేదన అందరిలోనూ ఉంది. అందుకే జగన్ తొలుత వాలంటీర్లు, మద్యం దుకాణాలపై తన విధానాన్ని చెప్పాలని వైసీపీ నేతలే ప్రశ్నించడం ఇప్పుడు పార్టీ నాయకత్వానికి మింగుడుపడటం లేదు.

# టీటీడీలో ఇతర మతస్తులను ఉద్యోగాల నుంచి వెంటనే తొలగించాలి

టీటీడీలో అన్యమతాలకు చెందిన ఉద్యోగులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ ఆనవాయతీని ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. అన్యమతస్తులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లో ఇప్పటికే భూమిపూజ చేసిన స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. సనాతనధర్మ పరిరక్షణ కోసం అందరూ కలసికట్టుగా ఉండాలని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోలేని పురాతన ఆలయాలను గుర్తించి, టీటీడీ నిధులను కేటాయించి వాటిని అభివృద్ధి చేయాలని కోరుతున్నానని అన్నారు. కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట రామాలయం ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందునే ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోందని సంజయ్ అన్నారు.

స్వామిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదని అన్నారు. బొట్టు పెట్టుకుని వెళితే మసీదులు, చర్చిల్లో ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నించారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

- మొదటి పేజీ తరువాయి

అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది.ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- మొదటి పేజీ తరువాయి

తన సినిమాలో “ఏ మేరా జహా” అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు.

హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- మొదటి పేజీ తరువాయి

సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.‘మెగా పీటీఎం 2.0’ ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజాయి ఏరులై పారేదని విమర్శించారు.

తమ ప్రభుత్వంలో గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు.ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, “మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?” అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది

## లిక్కర్ స్కామ్ లో వాస్తవాలు దేశం నివ్వెరపోయేలా ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

జగన్ పర్యటన సందర్భంగా ట్రాక్టర్ ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని మండిపడ్డారు. ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయని తెలిపారు. వైసీపీలో అస్తిత్వం కోసం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని... వెటకారం తగ్గించుకోవాలని, ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలని హితవు పలికారు. జగన్ రోడ్డు మీదకు వస్తే తలకాయలు కానీ, మామిడికాయలు కానీ పగలాల్సిందేనని చెప్పారు.

## టీడీపీ వాళ్లేమో ఒక్కొకరిని కంటారు.. అందరికీ ఇష్టం వచ్చినట్లు కనమని చెబుతారు

- మొదటి పేజీ తరువాయి

కనమని చెబుతారంటూ ఎద్దేవా చేశారు. టీడీపీ వాళ్ళు ముందు పిల్లల్ని కనాలని.. ఆ తర్వాత ఫ్యామిలీ ప్లానింగ్ గురించి మాట్లాడాలని అన్నారు పేర్ని నాని. రాష్ట్రంలో పోలీసులు రెడ్ బుక్ కోసం మాత్రమే పనిచేస్తున్నారని.. లా అండ్ ఆర్డర్ కోసం పనిచేయటం లేదని మండిపడ్డారు పేర్ని నాని. రాష్ట్రంలోని ఆకృత్యాలలో భాగమే కాకినాడ ఘటన అని.. కాకినాడ లైంగిక వేధింపుల ఘటన పోలీసుల పనితీరుకు అద్దం పడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు పేర్ని నాని. తెలుగు అమ్మ వంటిది, హిందీ పెద్దమ్మ వంటిది అంటూ పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ కి కౌంటర్ ఇచ్చారు పేర్ని నాని. పవన్ కళ్యాణ్ మోదీని తిడితే అందరూ తిట్టాలా, ఆయన హిందీ నేర్చుకోవాలంటే అందరూ నేర్చుకోవాలా, మరో పదేళ్లు చంద్రబాబును మోయాలి అంటే అందరూ మోయాలా అంటూ ప్రశ్నించారు పేర్ని నాని.

## ఒడిశాలో అమానుష ఘటన..కొత్త జంటకు తాలిబన్ తరహా శిక్షలు.. ఘోరంగా హింసించారు

పెళ్లి చేసుకోవడమే వారు చేసిన తప్పు. యువ జంట వివాహం స్థానిక ఆచారాలకు విరుద్ధం అని పాశవికంగా దాడి చేశారు. వీరి కలయిక సమాజంలో నిషిద్ధం అంటూ ఘోరమైన శిక్షలు వేశారు. అవమానించారు. ఆధునిక యుగంలోకూడా ఇలాంటి ఘటనలు కలవరం చేపుతున్నాయి. ఒడిశాలోని రాయగడ్ జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. అది ఒడిశాలోని రాయగడ జిల్లాలోని కంజామఝిరా గ్రామం.. ఈ గ్రామంలో ఓ యువ జంట స్థానిక ఆచారాలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారని దారుణమైన శిక్షను ఎదుర్కొన్నారు. స్వయాన అత్తకొడుకున్న పెళ్లాడిన యువతికి ఘోర అవమానం, దారుణమైన శిక్ష. అక్కడి సాంప్రదాయ నమ్మకాల ప్రకారం.. వారిది దగ్గర సంబంధంగా భావిస్తారు. వారిద్దరి కలయిక నిషిద్ధం. వివాహం చట్టబద్ధమైనప్పటికీ ఈ సంబంధం తోటి గ్రామస్తుల నుంచి తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొంది. వారు ఈ సంబంధాన్ని ఆమోదయోగ్యం కాని ఆచార ఉల్లంఘనగా భావించారు.

**ఎద్దుల్లా పొలం తున్నించారు..**

ఆచారం ప్రకారం.. వారు చేసింది తప్పు కాబట్టి శిక్ష అనుభవించాల్సిందే అని గ్రామస్థులు అవమానకరమైన దారుణమైన రీతిలో ప్రవర్తించారు. ఆ జంటను బహిరంగంగా అవమానపర్చారు. వారిని వెదురు ,చెక్క దుంగలతో తయారు చేసిన కాడికి కట్టారు. ఇది ఎద్దులు దున్నడానికి ఉపయోగించే కాడి లాంటిది. ఎద్దులా వారితో పొలం దున్నించారు. దీనికి సబంధించిన వీడియో వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న వీడియోలో ఆ యువజంట ఎద్దుల్లా నాగలి లాగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. గ్రామస్తులు అంతా చుట్టూ చేరి వారిని హింసిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ దృశ్యం తాలిబన్ తరహా శిక్షలను పోలి ఉందని , ఇది అమానవీయ రీతిలో ఉందని గ్రామస్తులు ప్రేక్షకుల్లా చూడడం దారుణం అని నెటిజన్లు మండిపడుతున్నారు.

**బహిరంగ అవమానం తర్వాత శుద్ధీకరణ ఆచారం..**

బలవంతంగా పొలం దున్నిన తర్వాత ఆ జంటను గ్రామ మందిరానికి తీసుకెళ్లారు. అక్కడ పెద్దలు వారిచే శుద్ధి కర్మలు చేయించారు. సామాజిక నిబంధనలను ఉల్లంఘించడం ద్వారా ఆ జంట చేసిన ‘పాపం’ను శుద్ధి చేయడానికి ఈ చర్యలు తీసుకున్నాం అంటున్నారు గ్రామస్తులు. ఈ శిక్ష వారిని అవమానపరచడమే కాకుండా వారి ధిక్కార తర్వాత వారిని సమాజంలో తిరిగి చేర్చడానికి కూడా ఉద్దేశించబడినవి అని సమర్థించుకున్నారు గ్రామస్తులు.

ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది.కార్యకర్తలు , పౌర సమాజ సంఘాలు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు . ఇటువంటి అనాగరిక, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## మోదకొండమ్మ అమ్మవారికి హోం మంత్రి అనిత పూజలు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 11:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించికొని, ప్రత్యేక పూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్ పై పరిశీలనకు సమీక్ష

### ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సమావేశం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 11 :** రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడి టింగ్ పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యింది. ఛైర్మన్ కూన రవికుమార్‌తో పాటు కమిటీలో సభ్యులు గా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు(బేబీ నాయన), గిడ్డి సత్యనారా యణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబం ధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీ రుకు సంబంధించిన పలు అంశాలను తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ. జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఏపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరిం చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి, వాటి నిర్వహణను మెరగుపరిచేం దుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికలు అందజేసిన పుడే తాము ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పదహారేళ్ల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని ఛైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు. విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ వివరించా రు. వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ రమేష్ సంస్థ కార్యక్రమాల ను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిం చారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కా రానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సూచించారు. విఎంఆర్‌డిఏ అకౌం ట్ల ఆడిట్ గురించి కూడా తెలుసుకున్నారు.

ఏపి పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృ ద్ధిలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కేటాయిం చిన భూములు, వాటిని ఏ మేరకు సద్వినియో గం చేసుకొని పరిశ్రమాలు ఏర్పాటు చేస్తున్నార నే అంశంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఆయా భూములను పారిశ్రామిక వినియోగానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించిన పుడు ఏ రకమైన చర్యలు చేపట్టారనే అంశంపై కూడా కమిటీ సభ్యులు ఆరా తీశారు. ఆయా పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనల మేరకు అవసరమైన మౌలిక వసతు లు కల్పిస్తున్నదీ లేనిదీ తెలుసుకు న్నారు.

శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యకలాపాల పై అక్కడి మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు వివరించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై పర్యా టక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ జి.వి.బి.జగదీష్ వివరించారు. ఈ సమావేశంలో ఏపి లెజిస్లేచర్ కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సింహాచలం, మెడ్ టెక్ జోన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, శ్రీకాకుళం, విజయన గరం, విశాఖ జిల్లాల పర్యాటక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, మాధవీలత, వి.ఎం.ఆర్.డి.ఏ. ఎస్టేట్ ఆఫీసర్ బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా మంత్రి సంధ్యారాణి





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 11:** గిరిజన ప్రాంతాల్లో ప్రతీ ఒక్కరికీ వైద్యం, విద్య, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన “బంగారు కుటుంబం %-% మార్గదర్శి” కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు వెలుగురాశిగా మారే అవకాశం ఉన్నట్లు చెప్పారు. మార్గదర్శిగా నిలిచే వారు తమ అనుభవంతో, విజ్ఞానంతో, స్ఫూర్తితో మరియు అవసరమైన సమాచారం ద్వారా పేద కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలన్నారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు బ్యాంకు రుణాల విషయంలో సహాయం చేయడం, పిల్లలకు విద్యా మార్గదర్శకత్వం ఇవ్వడం, ఆదాయ మార్గాలు చూపించడం వంటి చర్యలతో అభివృద్ధిని చాటాలన్నారు. మండలానికి 100 గోకులాల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు విస్తరణ, టిటిడి ద్వారా గిరిజన ఉత్పత్తులైన కాఫీ, పసుపు, చింతపండు కొనుగోలు వంటి అంశాలపై చర్చించారని వెల్లడించారు. పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతామని చెప్పారు.పి4 కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుండి అమలు చేస్తామని పేర్కొంటూ, తాను వ్యక్తిగతంగా పది బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రొఫైల్, ఆర్థిక ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. “విజన్ ఆంధ్రా 2047”లో భాగంగా జిల్లాలో రానున్న ఐదేళ్లలో ఆర్గానిక్ పంటల ఉత్పత్తిపై దృష్టిసారించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అరకు కాఫీ దేశంలోని ఏకైక ఆర్గానిక్ కాఫీగా గుర్తింపు పొందిందని చెప్పారు.ఈ సమావేశంలో జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఎపిఎస్ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ అరకువాలీ సిరియా దోన్ను దొర, డిఆర్డిఏ పిడి మురళి, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి నిత్యవసర సరుకులు అందజేసిన

### వైసిపి నాయకులు ప్రసంగి వాసు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 11:** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న 13 వ వార్డు సెక్టర్ నాలుగు శివశంకర్ నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులను వైసిపి 13 వ వార్డు వైసిపి నాయకులు ప్రసంగి వాసు అందజేశారు. అప్పలనాయుడు.పోలారావు.

## జిల్లాలో 1000 కోట్లతో రోడ్ల నిర్మాణాలు



- మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- ఇంటింటికీ సంక్షేమం, గంజాయి రహిత జిల్లా లక్ష్యం
- 2 కోట్ల పండ్ల మొక్కలు పంపిణీకి శ్రీకారం
- గిరిజన కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 11:** జిల్లాలో 1000 కోట్లతో రహదారుల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో ‘చైతన్యం - 2025’ పేరిట గంజాయి నిర్మూలనపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో పలు రహదారుల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే కొన్ని పూర్తయి వినియోగంలోకి వచ్చాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వృద్ధి కోసం బలమైన రోడ్డు మౌలిక సదుపాయాలు అత్యవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

**గంజాయికు బదులు ఉద్యానవన పంటలు**

రాష్ట్రాన్ని గంజాయి మహమ్మారి నుండి కాపాడాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు 2 కోట్ల మొక్కలను పంపిణీ చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. గంజాయికు ప్రత్యామ్నాయంగా సిల్వర్, మామిడి, జామ, సపోటా, నేరేడు, నిమ్మ, పనస, సీతాఫలం వంటి పండ్ల మొక్కలు గిరిజన రైతులకు అందిస్తున్నామని చెప్పారు.

**ఇంటింటికీ సంక్షేమ పథకాలు**

ప్రభుత్వ లక్ష్యం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించడం అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలో 9 లక్షల జనాభాలో లక్ష బంగారు కుటుంబాలుగా గుర్తించి, వారికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. పీ4 విధానంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

**గిరిజన కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు**

గిరిజన కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు చర్యలు ప్రారంభించామని మంత్రి వెల్లడించారు.

**గంజాయి పై ఉక్కు పాదం హోం మంత్రి వంగలపూడి అనిత:**

ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, గంజాయి సాగుపై రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి సాగు, రవాణా చేస్తున్న దళారుల నుండి 3.73 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశామని వెల్లడించారు.

గంజాయి సాగు చేయటం నేరమేనని, పట్టుబడితే ఆరు నెలల పాటు బెయిల్ లభించదని, అత్యంత కఠిన శిక్షలు ఎదురవుతాయని ఆమె హెచ్చరించారు.

**జైళ్లలో గిరిజన యువకులు అధికం**

విశాఖ సెంట్రల్ జైలు సందర్శన సందర్భంగా గంజాయి కేసుల్లో 700 మందికి పైగా గిరిజన యువకులు నిర్బంధంలో ఉన్నారని పేర్కొన్నారు. అమాయక గిరిజనులను దళారులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**జిల్లా యంత్రాంగం సమిష్టిగా గంజాయి నిర్మూలనపై దృష్టి**



జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ 35,000 ఎకరాల్లో పండ్లతోటల పెంపకానికి ?54 కోట్లతో మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ డ్రోన్‌ల సాయంతో 93 ఎకరాల్లో గంజాయి సాగును గుర్తించి నిర్మూలించామని చెప్పారు. 325 కుటుంబాలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ పంటలు అందించామన్నారు.ఈగల్ ఐ.జి. రవికృష్ణ మాట్లాడుతూ 1972 టోల్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి గోప్యత పూర్తిగా కాపాడబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా, జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభమై, అనంతరం మొక్కలు, విత్తనాల పంపిణీ జరిగింది. “స్వచ్ఛ సంకల్పం” గోడపత్రికను ఆవిష్కరించారు.



## మెప్మా రిసోర్స్ పర్సన్లకు టాబ్లు పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 11 :** జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం నందు జీవీఎంసీ జోన్-8 ఆధ్వర్యంలో మెప్మా రిసోర్స్ పర్సన్లకు టాబ్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు పాల్గొని, ఆర్పిలకు టాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ 8 కమిషనర్ హేమలత, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ మరియు కూటమి నాయకులు

కంపర ఆనంద్, నరిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, యలమంచిలి ప్రసాద్, ఆయతంశెట్టి గోపాలకృష్ణ, మూర్తి పట్నాయక్, పెప్సీ రమణ, నరవ అనూష, దాడి సురేష్, శరగడం అరుణ్ కుమార్ ఏపీడి చిరంజీవి, నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గున్నారు.

# వ్యవసాయ రంగంలో యాంత్రికరణ అవసరం





-స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 11)** :వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ అవసరమని, పండించే రైతును బ్రతికించాలని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆధునిక యంత్రాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. వివిధ కంపెనీలు ఏర్పాటుచేసిన యంత్రాలను స్పీకర్ తిలకించారు. వాటిని ఏ విధంగా ఉపయోగిస్తారో అడిగి తెలుసుకున్నారు. కొన్ని యంత్రాలను ఆయన స్వయంగా ఉపయోగించి చూశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి అయ్యన్న మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 72 వేల హెక్టార్ల భూమి సాగులో ఉందన్నారు. ప్రధానంగా వరి పంట 55 వేల హెక్టార్లలో సాగువుతుందన్నారు. రైతు కూలీల వ్యయం పెరిగి, వ్యవసాయం కష్టతరమవుతున్న నేపథ్యంలో యంత్రాల వినియోగం తప్పనిసరని అన్నారు. ఆధునిక యంత్రాలను వినియోగించే రైతులకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే సంవత్సరానికి వ్యవసాయ రంగంలో నర్సీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే పురుగులు మందు జల్లే డ్రోన్లను మండలానికి రెండు చొప్పున, రెండు లక్షలు చెల్లిస్తే పది లక్షల విలువగల డ్రోన్లను అందించేందుకు సిద్ధం చేశామన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక యంత్రాల వినియోగం వలన వ్యవసాయ కూలీల కొరత అధిగమించడమే కాకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేయవచ్చని, ఖర్చులు కూడా తక్కువ అవుతాయని అన్నారు. ఈ సందర్భంలో గైరంపేటకు చెందిన యువరైతు శివ గణేష్ ను స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్ చిటికెల కన్నయ్యనాయుడు, జడ్పిటిసి సుకల రమణమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, ఆర్డీఓ వి.వి రమణ, తహసిల్దార్ రామారావు, వ్యవసాయ శాఖ అధికారులు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జీసీసీ నిర్లక్ష్యం.మూడు నెలలుగా డబ్బులు రాక ఆవేదనలో కాఫీ రైతులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే మండలం జీకే వీధి పంచాయతీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆర్గానిక్ కాఫీ రైతులు జీ సీ సీ (గిరిజన సహకార సంస్థ) అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు అందించిన సమాచారం మేరకు, వారు సమర్పించిన 6200 కేజీల ఆర్గానిక్ కాఫీ చెర్రీకి సంబంధించిన రూ.20 లక్షలకుపైగా చెల్లింపులు 24 గంటల్లో వారి ఖాతాల్లో జమ కావాల్సి ఉండగా, ఇప్పటికి మూడు నెలలు పూర్తై నాల్గవ నెల ప్రారంభమైనా ఆ మొత్తాన్ని జమ చేయలేదు. రైతులు పలుమార్లు జీ సీ సీ ఆఫీసును సంప్రదించినా, "వేస్తాము, వేస్తాము" అనే మాటలతో తప్ప, ఆచరణలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు.దీంతో 27/06/2025న పాడేరు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి రైతులు వినతి పత్రం అందజేశారు.కలెక్టర్ ఈ విషయాన్ని చింతపల్లి జీ సీ సీ డిఎం పరిశీలించాలని ఆదేశించగా, 30/06/2025న డిఎం స్వయంగా గ్రామానికి వచ్చి, సరుకుల వివరాలను రైతుల నుంచి తెలుసుకున్నారు.రైతులు జిసిసికి కాఫీని ఇచ్చినట్లు నిర్ధారణ అయినప్పటికీ, డిఎం ఇచ్చిన హామీ ప్రకారం "రెండు, మూడు రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయి" అన్న మాటలు కూడా ఇప్పటి వరకు ఫలితాన్నివ్వలేదు. ఇప్పటికే నెలలు గడుస్తున్నా డబ్బులు జమ కాకపోవటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు జర్త కృష్ణ కాంత్, గుట్ట రామారావు అన్వేశ్వరి, గుట్ట మొత్తీ, జర్త లక్ష్మి తదితరులు కలెక్టర్ను కోరుతూ, జీ సీ సీ అధికారుల నిర్లక్ష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని, తమకు రావాల్సిన మొత్తం డబ్బులు వెంటనే ఖాతాలో జమ చేయాలన్నారు.ప్రభుత్వ సంస్థ అయిన జీ సీ సీ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా స్పందన లేకపోతే, జీ సీ సీ కార్యాలయం ఎదుట తమ కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం జరగేంతవరకు నిరసనకు దిగుతామని వారు హెచ్చరించారు.

## గ్యాస్ గోడౌన్ కు దారేది..?



**హుకుంపేట పెన్ పవర్ జూలై 11** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గిరిజన సహకార సంఘం నిర్వహిస్తున్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ కు వెళ్లే దారి లేక ప్రజల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు దాదాపు 200 పైగా సిలిండర్లను విక్రయాలు జరుగుతున్నప్పటికీ. గ్యాస్ గోడౌన్ కు వెళ్లే దారి సరిలేక కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గ్యాస్ గోడౌన్ కు వెళ్లే దారి. బురదమయంగా మారింది. దీంతో గ్యాస్
గుడౌన్లో నిలువ చేయవలసిన. సిలిండర్లు గోడౌన్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఉంచవలసిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ కూడా గుడౌన్ కు వెళ్లిన లారీ. బురదలో చిక్కుకుంది. దీంతో సిలిండర్లో కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలు దాదాపు 300 మీటర్లు గ్యాస్ కొనుగోలుదారులు సిలిండర్ మోసుకోక తప్పలేదు అని వాపోయారు. సంబంధిత. అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని గ్యాస్ గుడ్డాన్ కు వెళ్లే దారిని సరిచేయాలని పలువురు కోరారు.

## కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలన పై నడుం కట్టింది.

- కూటమి పాలనలో గణనీయంగా తగ్గింది
- జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి
- విశాఖలో మెట్రో కు సెప్టెంబర్ నెలలో శంఖు స్థాపన చేస్తాం
- టిసిఎస్ గూగుల్, కాగ్నిజెంట్ క్యాప్ జెమినీ వంటి సంస్థలు విశాఖకు వస్తున్నాయి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జూలై 1.** :ఈగల్ టీమ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో గంజాయి ఉక్కు పాదం తో అణచి వేశారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శుక్రవా రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల ఎకరాల్లో ఉండే గంజాయి సాగు ఇప్పుడు గణనీయంగా తగ్గింది అని తెలిపారు. సుమారు 300 కి పైగా గ్రామాల్లో గంజాయి సాగు మాన్పించి ఉద్యాన వన పంట లు ఇస్తున్నాం అని చెప్పారు. హెూం మంత్రి ప్రత్య క్షంగా గిరిజన గ్రామాల్లో గిరిజనులకు ఉద్యాన వన పంటలు సంబంధించినవి అందిస్తున్నారు
మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ విశాఖ లో డ్రగ్స్ అంటున్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వం ఉండగా విశాఖ లో డ్రగ్స్ కలకలం గుడివాడ అమర్నాథ్ మర్చిపోయినట్టు ఉన్నారు అని ఎద్దేవా చేశారు విశాఖ లో అనేక కంపెనీ లు వస్తున్నాయి.టీసీఎస్ , గూగుల్, కాంటి జెంట్ క్యాప్ జెమిని వంటి సంస్థలు విశాఖ కు వస్తు న్నాయి. వైసీపీ హయంలో ఇన్వెస్ట్ మెంట్ సమ్మి ట్ లో చేసుకున్న ఒప్పందాలు ఊసే ఎక్కడా లేదని అన్నారు విశాఖ లో డ్రగ్స్ మీద ఉక్కు పాదం మోపుతున్నాం.రోడ్లు మీద రౌడీ లు పెట్టుకుని వైసీపీ నేతలు ఇంట్లో నుంచి బయట కు వస్తున్నారు అని అన్నారు. యోగాంధ్ర కార్య క్రమంతో ప్రపంచ వ్యాప్తంగా విశాఖ పేరు పొందింది.ఈ పేరు రావడాన్ని చూసి విశాఖ వైసీపీ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు విశాఖలో మెట్రో కు సెప్టెంబర్ నెలలో శంఖు స్థాపన చేస్తాం అని తెలిపారు. వైసీపీ నేతలు విలేఖరులను, ఫోటోగ్రాఫర్లను ఇంటికి వెళ్ళి కొట్టే పరిస్థితికి దిగజారిపోయారు అని అన్నారు. వైసీపీ నేతలు విశాఖ జిల్లా పరిషత్ లో మెజారిటీ ఉన్నప్పటికీ వారిలో వారే దిగజారుడు రాజకీయాలు చేసుకుంటున్నా రు.అది వైసిపి పార్టీ పరిస్థితి అని హేళన చేశారు.

## "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ"



### విజయవంతం చేద్దాం - బొత్ససత్యనారాయణ

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జులై 11** :మద్దిలపాలెం పార్టీ కార్యాలయం లో విశాఖప ట్నం తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త మెల్లి అప్పారావు గారి ఆధ్వర్యంలో విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గ స్థాయి బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం ప్రారంభం జరిగింది శుక్రవారం నిర్వహించిన సమావేశం లో శాసన మండలి నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ నియోజ కవర్గాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు ఉద్దేశించబడినదిగా తెలిపారు. 15 నియోజక వర్గాల వార్డు అధ్యక్షులు మరియు కార్యకర్తలు ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందదాయ కమన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా, ఒక్క హామీను కూడా అమలు చేయకపోవడం దురదృష్టకర మన్నారు. "రాజకీయాల్లో మాట నిలబెట్టుకోవ డం అత్యంత ముఖ్యం. కానీ చంద్రబాబు గారి రాజకీయ జీవితంలో హామీలను నెరవేర్చిన సందర్భం లేదని" విమర్శించారు. ప్రజల్లోకి వెళ్లి "బాబు షూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమా న్ని విస్తృతంగా చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లాంటి కూటమి నేతలు ఇచ్చిన హామీలన్నీ వాస్తవానికి దూరమైనవని, ప్రజలను మభ్యపెట్టేందుకు రూపొందించిన అబద్ధపు ప్రచారాలేనని ఆరోపించారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని జిల్లాలకే పరిమితం చేయడాన్ని ప్రశ్నిస్తూ, ఇది న్యాయమా అని నిలదీశారు. గతంలో రుణమాఫీపై చేసిన మోసం మాదిరిగా నే, ఇప్పుడు తెచ్చిన అప్పులు ఎలా వినియోగి స్తున్నారో ప్రజలకు తెలియడం లేదని అన్నారు.
కె.కె. రాజు మాట్లాడుతూలి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో కుల, మత, పార్టీ లాంటి భేదాలు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందినట్లుగా గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, ఎల్లో మీడియా ద్వారా జగన్ గారిపై తప్పుడు ఆరోపణలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించా రు. అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా, వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి కుట్ర రాజకీయాలు చేస్తుండటం దుర్మార్గ మన్నారు.ప్రతి కార్యకర్త, ఈ పరిస్థితిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, త్వరలో ప్రతి వార్డులో "గడప గడపకు బాబు షూరిటీ -మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా కార్య క్రమం ఉండనున్నదని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర, మహంతి నాయకులు గొలగాని శ్రీనివాస్, నడింపల్లి కృష్ణరాజు, మొల్లి లక్ష్మి, నక్కెళ్ల లక్ష్మి, పల్లా అప్పలకొండ, ఐ.హెచ్. ఫారోకి, అల్లంపలి రాజు బాబు, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, మువ్వల సురేష్, పల్లా దుర్గారావు, నందూరి సత్య శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం, ఉమ్మడి దాస్, ఏమండి సత్యనారాయణ, పతివాడ కనక రాజు, బొండా శ్రీను, బోని శివ రామకృష్ణ, పులగం కొండా రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, బొండా ఉమా మహేశ్వర రావు, దేవరకొండ మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాబా దినోత్సవం ర్యాలీ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 11** :జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ప్రపంచ జనాబా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాల యం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ ర్యాలీ సత్యం జంక్షన్ మీదుగా మరలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది.డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడతూ ఈ సంవత్సరం నినాదం "ప్రణాళి కాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణ ల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం", అని నినాదం చేస్తూ ర్యాలీ కొనసా గింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జ గదీశ్వర రావు మాట్లాడుతూ పట్టణ మరియు ప్రాధమిక ఆరోగ్య కేంద్రము లలో ఉన్న ఏఎన్ఎం ఎస్ ఆశా కార్యకర్తలు ప్రపంచ ఆరోగ్య దినోత్స వం సందర్భంగానే కాకుండా మిగతా రోజులలో కూడా కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతు లైనటు వంటి ఐ.యు.సి.డి , నోటిమాత్రలు, అంతర ఇంజక్షన్లు, నిరోద్ లు, గురించి ప్రజలకు చైతన్య పరచాలని తెలియచేసారు. తదుపరి జిల్లా విస్తరణ మరియు ప్రచారణ అధికారి శ్రీ బి.నాగేశ్వర వారు వారు మాట్లాడుతూ టీనేజ్ లో గర్భం దాల్చకుండా చూసుకోవాలని, వివాహ వయస్సు 20 సం"లు దాటిన తర్వాత పెళ్ళైన వారు కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్దతులు పాటించాలని తెలియచేసారు. తదుపరి జిల్లా గణాంక అధికారి బి.విజయలక్ష్మి వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహా రం మరియు ప్రణాళిక ప్రకారం వాక్సినేషన్ చేసుకోవాలని, మరియు తాత్కాలిక పద్ధతులైన గర్భ నిరోధక మాత్రలు, పి.పి.ఐ.యు.సి.డి. పద్ధతులు వాడాలని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో డా.ఆర్.రమేష్, డా.హారిక, , జిల్లా సమన్వయకర్త, డా.ఎన్.వి.సమత, జిల్లా ప్రోగ్రాం అధికారులు, శశి భూషణ్, మలేరియా సిబ్బంది, టి.బి సిబ్బంది, వైద్య ఆరోగ్య కార్యాల యసిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యా ర్థినులు మరియు నాగభూషణం, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం.





**గుమ్మలక్ష్మీపురం జులై 11. పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గ కేంద్రంలో కురుపాం మార్కెట్ యార్డ్ ఆవరణంలో శుక్రవారం నాడు కురుపాం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు,ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా కడ్రక కళావతి మరియు వైస్ చైర్మన్ గా గార గౌరీశంకర్ రావు మరియు పాలకవర్గ సభ్యులుగా 13 మంది కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరీ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్,దత్తి లక్ష్మణరావు,కాపు,వెలమ,ట్రైకర్ బోర్డు డైరెక్టర్స్ శేఖర్ పాత్రుడు,అక్కేన మధుసూదనరావు,గొట్టాపు వెంకట్ నాయుడు,పువ్వల లావణ్య, పాలకొండ ఏఎంసి చైర్మన్ తోయక సంధ్యారాణి,కురుపాం జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు డొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్,
మార్కెటింగ్ కమిటీ ఏడీ,ఏఓ నియోజకవర్గంలోని కూటమి ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు,కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ పంచాయతీ కమిటీలు నియామకం :చిరంజీవి చెట్టి





**హుకుంపేట పెన్ పవర్ జూలై 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలంలోని 33పంచాయితీలకు పంచాయతీ కమిటీలు మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా అరకు ఇంచార్జ్ చెట్టి చిరంజీవి పాల్గొని కమిటీలు నియమించారు.

చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయటంలో పంచాయతీ కమిటీలు క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేయాలని అప్పుడే పార్టీ బలపడుతుందని అన్నారు. పంచాయతీ కమిటీలు పార్టీ బలోపేతానికి ముఖ్యపాత్ర పోసించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు పరదాని సురేష్, ప్రధాన కార్యదర్శి మోహన్, ఉపాధ్యక్షులు రాంబాబు దొర, కార్యదర్శిలు మహేష్, ప్రసాద్, చిరంజీవి, మజ్జి, సోములు, సునీల్, రాజారావు, నాగరాజు, నరసింగరావు,అప్పారావు, మోహన్, గణేష్,జనసైనికులు పాల్గొన్నారు.

## శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీశ్రీ దారాలమ్మ తల్లి

అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 11:**అంతఃరాష్ట్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ దారాలమ్మ తల్లి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిట లాడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండ ఘాట్ రోడ్ పై కొలువైయున్న శ్రీశ్రీ దారాలమ్మ తల్లిని దారకొండ గ్రామానికి చెందిన అమ్మవారి భక్తులు ప్రముఖ వ్యాపారవేత్త అనుమాలశెట్టి.శ్రీను,లక్ష్మి దంపతులు,వియ్యపు.చిన్న, లోవకుమారి దంపతులు అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు రకరకాల పండ్లతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారు శాకాంబరి దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు.అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరించాలని వైసీపీ శ్రేణులకు ఆదేశం





**గాజువాక :పెన్ పవర్, జూలై 11:**బాబు షూరిటీ మోసం గ్యారంటీ నీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని గాజువాక వైసీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 71 వ వార్డు శ్రీనగర్ వైసీపీ కార్యాలయంలో వైసిపి వార్డు అధ్యక్షుడు భూపతి రాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమనికి గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఉన్న విద్యార్థులందరికీ 15వేల రూపాయలు చెల్లిస్తానని చెప్పి విద్యార్థులను కూడ మోసం చేసారన్నారు. బాబు మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, టిడిపి ఎమ్మెల్యేలు తొలి అడుగు పేరుతో ప్రజల్లోకి వెళ్తే ప్రజలు తిరుగుబాటు చేయడం చూస్తున్నామని అన్నారు. కొంతమంది నాయకులు వైసిపి కండువాతో కార్పొరేటర్ గా గెలిచి వారి స్వార్థం కోసం పార్టీని విడిచి టిడిపి కండువాలను కప్పుకున్నారని అన్నారు. 71 వ వార్డు వైసీపీ అధ్యక్షుడు గా డైనమిక్ లీడర్ భూపతి శ్రీనివాస్ ని నియమించాం అని అయన ను వార్డ్ కోర్పిరేటర్ గా గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరి పై ఉందన్నారు.ఈ



సమావేశంలో 64 వ వార్డు వైసీపీ అధ్యక్షుడు, ధర్మాల శ్రీను, వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే రాజయ్యపేట పారిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించాలి.

జనసేన పార్టీ రాజయ్యపేట అధ్యక్షులు పిక్కి స్వామి



**పాయకరావుపేట, పెన్ పవర్ జూలై 12 :** తక్షణమే నక్కపల్లి మండలం రాజంపేట గ్రామంలో గల పారిశుద్ధ్య కార్మికులకు తక్షణమే జీతాలు అందించాలని జనసేన పార్టీ రాజయ్యపేట అధ్యక్షులు పిక్ స్వామి పేర్కొన్నారు. పంచాయతీలో సుమారు 6 నుండి 8 లక్షలు డ్రా చేశారని పంచాయతీ సిబ్బంది ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు అయినప్పటికీ పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. అలాగే గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా సరిగా వేయట్లేదు అని పంచాయతీ కార్యదర్శి సత్యం కి ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోవట్లేదు అన్నారు. దీనిపై ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కొందరు అన్న కూటమి ప్రభుత్వం బలపడాలంటే బలహీనులు పక్కన పోరాడాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు దృష్టిలో ఉంచుకొని విలేకరులతో మాట్లాడటం జరిగిందన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా బ్రతుకుతారు ఏం తింటారు అని ప్రశ్నించారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేలా జీతాలు ఇవ్వాలని నాయకులు పిక్కు స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుడు అప్పారావు, జన సైనికులు దైలపల్లి కాశి కొన్నాడు భూలోక తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తుల సేవలో "చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్":నీలి సుబ్బలక్ష్మి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 11:** సింహాచలం అప్పన్న గిరి ప్రదక్షణ సందర్భంగా ప్రతి సంవత్సరం చైల్డ్ హెల్ప్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు భక్తులకు తమ సేవలను అందిస్తున్నారు దానిలో భాగంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో భక్తులకు కాళ్ల నొప్పులను తగ్గించేందుకు స్ప్రే మాత్రలు. అమృతాంజన్ మెంతో ప్లస్. బిస్కెట్లు వివిధ రకాల తినుబండారాలను భక్తులకు అందజేస్తూ వారి బృందం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తమ సంస్థ ద్వారా పాఠశాలల్లో మంచినీటికై యు వి వాటర్ ప్లాంట్ అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో తమ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించ నున్నామని సంస్థ అధినేత నీలి సుబ్బలక్ష్మి తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ చేతుల మీదుగా ఓ ఆర్ ఎస్.బిస్కెట్లు మందులను ఇతర ఆహార పదార్థాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమం లో ఈ మంగవేణి టి శివకుమారి పూజ చౌదరి.తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు భూ కబ్జాదారులు అరెస్ట్.

**బిమిలి,పెన్ పవర్, జులై 11 :**మాపూర్వీకులు సంబంధించిన స్థలం అంటూ తప్పుడుపత్రలు సృష్టించి అర్ధరాత్రి సమయం లో రేవల్లపాలెం (శ్రీనివాసపాఠశాల) దగ్గరలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఅవుట్ లో1500 గజాల స్థలమును చదును చేసి అడిగిన వారిపై తిరగ బడడంతో అసలు స్థల యజమానుల ఫిర్యాదుతో ముగ్గురు యువకులను నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో సీఐ జి.బాలకృష్ణ, ఎస్.ఐ.రాము ముద్దాయిలైన మధురవాడకు చెందిన బెవర అనిల్ కుమార్,బెవర వెంకటేష్ శ్రీకాకుళం జిల్లా సారవకోటకు చెందిన పగోటి దిలీప్ కుమార్ లను అదుపు లోకి తీసుకున్నా రు.బెవర అనిల్ కుమార్ అనే వ్యక్తి వాళ్ళ ముత్తాత బేవర అప్పలనర్సయ్య అడంగల్ లో ఉన్నాయని స్థలం కబ్జాకు ప్రయత్నించాడు 2019లో ఇదే ముఠా ఇంకో స్థలం కూడా అమ్మారు 2023లో ఇదే తరహాలో భూ



కబ్జాకు ప్రయత్నించారు భూ కబ్జాకు ప్రయత్నించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని కోర్టుకు తరలించిన పీఎం పాలెం పోలీసులు.

# సచివాలయం సిబ్బంది కి కటుమూరిసతీష్ వీడ్కోలు





**46 వార్డు ప్రజలకు మీరు చేసిన సేవలు మరువ లేనివి**

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జులై 11 :**జీవీఎంసీ 46వ వార్డు లో ప్రజలకు ఎన్నో సేవ లు అందించి వేరే ప్రాంతాలకు ఉద్యోగ రీత్యా బదిలీ పై వెళ్తున్న 27 సచివాలయ సిబ్బందిని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఘనంగా సన్మానిం చి, మెమెంటో లు బహుకరించి వీడ్కోలు పలి కారు. శుక్రవారం జీవీఎంసీ 46,వ వార్డు లో జరిగిన కార్యక్రమంలో బదిలీ పై వెళ్తున్న సచివా లయం సిబ్బంది కి కటుమూరిసతీష్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కటుమూరి సతీష్ మాట్లాడుతూ 46వ వార్డు ప్రజలకి అందుబా టులో ఉంటూ నిత్యం ప్రజల కోసం సేవలందిం చే సచివాలయ సిబ్బంది బదిలీపై మరో చోటికి వెళ్లడంతో బాధాకరంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 46వ వార్డులో నిత్యం ప్రజలకు సేవలు అందించే సచివాలయ సిబ్బంది బదిలీ కావడంతో స్థానికులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తమలో ఒకరిగా కలిసిపోయి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న సచివాలయ ఉద్యోగులు మరో ప్రాంతానికి బదిలీ కావడం విచారకరమని, అయితే ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా బదిలీ లు తప్పు అని, ఈ సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ తెలిపారు. మీరు ఎక్కడున్నా ప్రజకి అందుబాటులో ఉండాలని ఆయన సచివాలయ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, బి గోవిందరాజు, కె చిన్నా, పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు జాగ్రత్త వహించాలి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక :పెన్ పవర్, జూలై 11:** సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు జాగ్రత్త వహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్త వహించాలని విష జ్వరాలు వ్యాపించే దోమలు మంచి నీటిలోనే వృత్తి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జనసేన వార్డు అధ్యక్షుడు సిరిసిపల్లి కనకరాజు, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు,మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, ఉపాధ్యాయుల, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాలో 38 బాలవికాస్ కేంద్రాల ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం దారకొండ కోలనీలో గురు పౌర్ణమి సందర్భంగా బాలవికాస్ కేంద్రాన్ని శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ నిర్మించిన 51 దేవాలయాల్లో 38 దేవాలయాల్లో బాలవికాస్ కేంద్రాలు ప్రారంభమయ్యాయని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరాజు తెలిపారు. బాలవికాస్ కేంద్రాల్లో బడిలో నుంచీ ఇంటికి తిరిగే విద్యార్థులకు సాయంత్రం ఒక గంట హోమ్వర్క్, మరో గంట నీతి పద్యాలు, అభినయ గేయాలు నేర్పించనున్నారు. ప్రతి శనివారం భజన కార్యక్రమాలు, ఆదివారం పగలు ఆటలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.బాలవికాస్ కేంద్రాల ద్వారా విద్యార్థుల్లో మంచి సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, క్రమశిక్షణ వంటి విలువలు పెంపొందుతాయని, ఇది ఉన్నత విద్యకు దోహదపడుతుందని గణేశ్వరరాజు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా బాలవికాస్ కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి, అర్చకుడు సాగిన భూపతి, బాలవికాస్ మాతాజీ తగ్గి వసంతదేవి, దేవాలయం కమిటీ సభ్యులు, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ భూలోకమాత అమ్మవారి గుడికి రోడ్డు విస్తరణ లో ఆటంకం

- విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణ వ్గోపాల్ ని కలిసి వినతిపత్రం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 11 :**మద్దిలపాలెం సీఎమ్మార్ సెంట్రల్ సమీపంలో ఉన్న శ్రీ భూలోకమాత అమ్మవారి గుడికి రోడ్డు విస్తరణ నేపథ్యంలో ఎటువంటి ఆటంకం కలి గించరాదని కోరుతూ ఆలయ కమిటీ ప్రతినిధు లు విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణ వ్గోపాల్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. విశిష్ట చరిత్ర కలిగిన ఈ అమ్మవారి గుడికి ఎంతో ప్రాశస్త్యం ఉందని, ఈ నేపథ్యంలో గుడి అభివృద్ధికి సహక రించాలని ప్రణవ్ గోపాల్ ని కోరారు. రోడ్డు విస్తరణ నేపథ్యంలో అమ్మవారి గుడి యధాస్థా నంలోనే ఉండేవిధంగా చర్యలు చేపట్టి భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరారు.అలాగే గుడి ఎదురుగా మూడు రహదారులు ఉన్న పరిస్థితుల్లో పండగల సమయాల్లో రద్దీ నెలకొని భక్తులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని తెలియజేశారు. ఈ పరిసరాల్లో మూడు రహదా రులుగా ఉన్న ప్రాంతాన్ని రెండు రహదారులుగా మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కూడా కమిటీ కోరింది. వినతి స్వీకరించిన విఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ప్రణవ్ గోపాల్ గారు మాట్లాడుతూ భూలోక అమ్మవారిని గుడిని యధాస్థానంలో ఉండే విధంగా ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పా రు. మూడు రహదారులను రెండు రహదారులు గా మార్పు చేయడం తమ పరిధిలోనిది కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమి టీ అధ్యక్షులు బేరి గురునాధ రెడ్డి, కార్యదర్శి జీరి అప్పలస్వామి రెడ్డి, కోశాధికారి గాలి శివ కుమార్ రెడ్డి, జీవీఎంసీ 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బర్ల బాలకృష్ణ, బీజేపీ అధ్యక్షుడు ఉమా మహే శ్వర రెడ్డి, జనసేన అధ్యక్షుడు ఎ నాని, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలింపు సరికాదు

- విద్యార్థుల లేనంటూ సాకుతో కళాశాల రద్దు చేయడాన్ని నిరసిస్తూ ప్రకటన
- కాంగ్రెస్ నేత కారే శ్రీనువాసు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 11:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి అనుబంధంగా కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తరలించాలన్న నిర్ణయం సరికాదని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కారే శ్రీనువాసు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. స్థానికంగా పత్రికా విలేకరులతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణాన్ని చూపించి ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం తీసుకున్న కళాశాల రద్దు నిర్ణయాన్ని తిరస్కరించారు."ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. ఇలాంటి ప్రాంతానికి చెందిన యువతకు వ్యవసాయ విద్య ద్వారా మార్గదర్శనం కావాల్సిన సమయంలో, విద్యా అవకాశాలను మరింతగా విస్తరించాల్సిన సమయంలో కళాశాలను తరలించటం అన్యాయమైందే" అని అన్నారు.ప్రభుత్వాలు గతంలో ఎన్నో కృషులు చేసి ఏర్పాటు చేసిన సంస్థలను, ఇప్పటి అధికారులు వివిధ సాకులతో తొలగించాలనుకోవడం తగదన్నారు. అభివృద్ధి ప్రారంభ దశలో ఉన్న చింతపల్లి వంటి ప్రాంతాలలో ఈ విధంగా ప్రభుత్వ సంస్థల తరలింపు గ్రామీణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తుందని పేర్కొన్నారు.సేంద్రీయ వ్యవసాయ సాగుకు ముఖ్య కేంద్రంగా జిల్లాను ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రకటించిన నేపథ్యంలో, ఇక్కడ ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగించాల్సిన అవసరం మరింతగా ఉందని అన్నారు. ఇది స్థానిక రైతులకు, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ అందించే దిశగా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయ అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం చింతపల్లిలోనే కళాశాల కొనసాగించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు."ఇది సమగ్ర జిల్లా అభివృద్ధికి అవసరమైన నిర్ణయం అవుతుంది" అని కారే శ్రీనువాసు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవవరపు రాజబాబుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు పల్ల కేరి బృందం



**పాయకరావుపేట పెన్ పవర్ జూలై 12:** ఇటీవల పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ గా నాయకులు దేవరపు రాజాబాబు తెలుగుదేశం పార్టీ నుండి బాధ్యతలు తీసుకున్నందుకుగాను శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి బృందం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాల్వతో సత్కరించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత అడుగుజాడల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేములపూడి అప్పారావు సీనియర్ నాయకులు సీకోలు కొండబాబు అడ్వకేట్ నెలపర్తి నాగేశ్వరరావు యువ నాయకులు బోడపాటి శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కేరి అన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు స్పందించిపరిష్కారం

- జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 11 వినతులు
- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై-11 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 11 వినతులు వచ్చాయ ని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న %గా+=గా% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 11 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యా దులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

# రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులకు శంకుస్థాపన





- నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, జూలై 11 :** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 1 వ వార్డు బాలాజీనగర్ పాచిపేటలో రూ.57 లక్షల తో నిర్మించనున్న రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 మధ్యలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని.. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రెయిన్లు, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు నిర్మించామని వివరించారు. అందుకు ధీటుగా అభివృద్ధి చేసి, 93 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలు అభివృద్ధి మాటే మర్చిపోయారని, టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ కనబడుతున్నాయని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాలతో అవాంతరాలు సృష్టించాలని ప్రయత్నించినా పాచిపేటలో రోడ్డు నిర్మాణం జరిగి తీరుతుందని..గ్రామస్తులు కోరిన విధంగా రేషన్ డిపో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాల అవకతవకల ఆరోపణలపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. సుప రిపాలనలో తొలి అడుగు ప్రచారం, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాచిపేట గ్రామంలో ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని, వైసీపీ ప్రభుత్వాన్ని మించి సంక్షేమాన్ని అందించి ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నామని తెలిపారు. రూ. 2 వేల పెన్షన్ ను రూ. 3 వేలకు పెంచడానికి జగన్మో హన్ రెడ్డికి అయిదేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ. 3 వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. 67 లక్షల మందికి తల్లికి వందనం అందించామని వెల్లడిం చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మిన సూరిబాబు, కొప్పుల రమేష్, గాడు అప్పలనాయుడు, దండు వెంకటేష్, నరవ రామారావు, దొంతల సూర్య, అనురాధ, ఎమ్మార్వో రామారావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో ఆషాఢ మాసం మూడవ శుక్రవారము విశేష పూజలు!



ఆలయ ప్రాంగణంలో మందికి అన్న ప్రసాద వితరణ!



**బిమిలి, పెన్ పవర్, జులై 11:**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు ఆషాడం మాసం బహుళ పక్షం పాఢ్యమి మూడవ శుక్రవారం సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు తదితరులు నిర్వహించి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలం కరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు,

ఈ సందర్భంగా మధురవాడ పిలకవానిపాలెం వాస్తవ్యులు శాన్న లక్ష్మణ రావు, వరక్ష్మీ దంప తులు ఏర్పాటు చేసిన పులిహెూర ప్రసాదం అమ్మవారికి నైవేద్యంగా నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు,ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా ఈరోజు శుక్రవారం విజయనగరం జిల్లా నందిగాం వాస్తవ్యులు (మధురవాడ స్వతంత్ర నగర్ నివాసి) పోతిన అప్పారావు, లక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయంలో (300) మూడు వందల మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాదం (అన్నసంతర్పణ) నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరి నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతిన శివ, కమిటీ సభ్యు లు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, బంక వాసు, పిళ్లా సన్యాసిరావు , పిళ్లా రాజు,ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, వాండ్రాసి అప్పారావు, పిళ్లా సూరి పాత్రుడు, సుందర వెంకటరావు, శ్రీను, పిళ్లా తమ్ము నాయుడు, దుక్క అప్పారావు, పోతిన రాంబాబు, ఆలయ సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 11 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.



# పార్టీలకతీతంగా వాసుపల్లి సేవలు.

టిడిపి వార్డు నేతకు రూ. 5000 ఆర్థిక సాయం.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 11 :**దక్షిణ నియోజకవర్గంలో నిస్వార్థ సేవలు అందించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలకు అతీతంగా 33వ వార్డుకు చెందిన టిడిపి నేతకు రూ. 5000 మెడికల్ ఖర్చులకు అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం రమేష్ రెడ్డికి సొంత నిధులతో ఐదు వేల నగదును అందజేశారు. టీడీపీ పార్టీలో విశేషాలు అందించి ఇటీవల షుగర్ వ్యాధి వలన తన ఎడమ కాలును తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక ఇబ్బందలు పడుతున్న ఆయనకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కులం మతం, పార్టీ చూడకుండా సేవ చేయాలన్న జగనన్న ఇన్స్పిరేషన్ తో తోచిన సహాయం అందించగలుగుతున్నానని చెప్పారు. నిస్వార్ధ ప్రజా సేవతోనే నాయకుడు కాగలడని, స్వార్థపూరిత రాజకీయాలు తనకు మొదటి నుండి అలవాటు లేదని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. తనను నమ్మిన ప్రజలకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా నిలవడమే తన లక్ష్యమని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అంగనవాడి వైస్ ప్రెసిడెంట్ కొల్లి సత్యవతి , సౌత్ అంగనవాడి ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, అరుగుల రాజు,కోరాడ సురేష్, పిల్లి అజయ్ రెడ్డి చింతకాయల వాసు, గంగళ్ల రామరాజు, బూరెల చిన్న, తమ్మినేని శీను తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వైయస్ఆర్‌సీపీ కార్యకర్త దారుణ హత్య

శ్రీకాకుళం జిల్లాలో దారుణం

**శ్రీకాకుళం జిల్లా:పెన్ పవర్, జులై 11** ఎచ్చెర్ల మండలం ఫరీద్‌పేట గ్రామ సమీపంలో పట్టపగలే దారుణ హత్య జరిగింది. గ్రామంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుపై వైయస్ఆర్‌సీపీ కార్యకర్త, ఉప సర్పంచ్ సత్తారు గోపి (35) దారుణ హత్యకు గురయ్యాడు. రాళ్లు, కర్రలతో దుండగులు తల, శరీర భాగాలపై కొట్టి అతన్ని హతమార్చిన ఘటన పట్టపగలు నడిరోడ్డుపై జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ హత్య వెనుక టీడీపీ కార్యకర్తలు ఉన్నారని వైయస్ఆర్‌సీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

సత్తారు గోపి వైయస్ఆర్‌సీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ క్రియాశీలక కార్యకర్తగా గుర్తింపు పొందాడు. ఎన్నికల ఫలితాల తర్వాత కొద్ది రోజులకే అదే గ్రామంలో మరో వైయస్ఆర్‌సీపీ కార్యకర్త కూన ప్రసాద్ హత్యకు గురైన ఘటన స్థానికంగా ఉద్రిక్తతను రేకెత్తించింది. ఈ రెండు హత్యల వెనుక రాజకీయ కక్షలే కారణమని వైయస్ఆర్‌సీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో బాధితుడి బంధువులు, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేసినప్పటికీ, ఈ ఘటన స్థానికంగా భయాందోళనలను రేకెత్తించింది. వైయస్ఆర్‌సీపీ నాయకులు ఈ హత్యను టీడీపీ నాయకులు ప్రోత్సహించిన దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.వైయస్ఆర్‌సీపీ నాయకులు ఈ ఘటనపై తీవ్ర స్పందన వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చట్టం, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, రెడ్ బుక్ రాజ్యాంగంలో యథేశ్చగా హత్యలు, అరాచకాలు జరుగుతున్నాయని మండిపడుతున్నారు. "సత్తారు గోపి హత్య రాజకీయ కక్ష సాధింపు చర్య. టీడీపీ కార్యకర్తలు బహిరంగంగా హత్యలకు పాల్పడుతున్నా, ప్రభుత్వం, పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యలపై వెంటనే నిష్పక్షపాత విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# చింతపల్లిలో సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల రద్దు ప్రభుత్వము ఉపసంహరించుకోవాలి





## మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 11 :** చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి అనుబంధం గా కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రద్దు చేస్తూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు, ఉమ్మడి రాష్ట్రం అప్పటి గిరిజన సంక్షేమ మంత్రి పసుపులేటి బాలరాజు 2011 ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి అనుబంధంగా వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల మంజూరు చేయించారు, గిరిజన ప్రాంత విద్యార్థులు వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ వ్యవసాయ రంగానికి మేలు చేయాలనే లక్ష్యంతో చింతపల్లిలో స్థాపించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం దారుణమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారంస్థానికపాత్రికేయులతో మాట్లాడుతూ 2011లో చింతపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ కళాశాలను ఏర్పాటు చేసి గిరిజన ప్రాంత విద్యార్థులకు వ్యవసాయ రంగ విద్య అందించేందుకు తాము ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. విద్య, వైద్య సంస్థలతో పాటు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన ప్రాంత అభివృద్ధికి బాటలు వేశాం. కానీ 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేయడం, పైగా ప్రభుత్వ నిర్ణయం లేకుండానే చైర్మన్లు రద్దు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదు అని ఆయన అన్నారు. తక్షణమే రద్దు ఉత్తర్వులను వెనక్కి తీసుకుని కళాశాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని, వ్యవసాయ పాలిటెక్నిక్ చైర్మన్లను ఆయన కోరారు. చింతపల్లి ప్రాంతం సహజసిద్ధంగా వ్యవసాయానికి అనుకూలమని, పాడి పరిశ్రమ, తస్సారు, సిల్క్ ఫారం, పట్టు పరిశ్రమలను పునరుద్ధరించడం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్య ద్వారా యువత శాస్త్రవేత్తలుగా మారి ఈ ప్రాంతవ్యవసాయ రంగఅభివృద్ధికితోడ్పడతారు. కానీ గత ప్రభుత్వాలు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం వల్ల గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమై గ్రామాల్లోనే ఆగిపోవాల్సి వస్తోంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాలిటెక్నికల్ కళాశాలలో చదివి ఉన్నత విద్య వంతులయ్యారని అటువంటి కళాశాలలో అడ్మిషన్లు లేవంటూ ఎత్తివేల నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు ఇందులో భాగంగా చింతపల్లి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల సందర్శించి విద్యార్థులతోకలసి విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది . సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏడిఆర్ మరియు శాస్త్రవేత్తలను కలిసి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రద్దుచేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందో అడిగి తెలుసుకున్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలు స్థాపిస్తే ఆర్గానిక్ వ్యవసాయ రంగానికి యువత మరింత ఆకర్షితులవుతారని సూచించారు. రద్దు ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమానికి సిద్ధమవుతామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఉల్లి లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి సభ్యుడు దేపురు గిరిబాబు, మాజీ సర్పంచ్ చిన్నబ్బాయి, చెరెకి పొట్టయ్య, పండ నాగరాజు, కుడుముల వినోద్ తదితరులు పాల్గొన్నారు.





# అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ జరిగింది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు వివరణ





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 11 :** పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 92 వ వార్డు, గోపాలపట్నం పెట్రోల్ బంక్ దరి, పిన్నమనేని కల్యాణ మండపం%శ్రీశీ% ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి లక్షలాది భక్తులు హాజరయ్యారని, విశాఖపట్నం జిల్లాతో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి కూడా అనేక మంది భక్తులు పాల్గొన్నారని అన్నారు. మొత్తం 32 కిలోమీటర్ల పరిధిలో గిరిప్రదక్షిణ అత్యంత శ్రద్ధా భక్తులతో జరిగిందని, దారి పొడవునా వివిధ సంఘాల ప్రతినిధులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారని, కొంతమంది సేవకులు గిరి ప్రదక్షిణ భక్తుల పాదాలకు మసాజ్ లు చేయడం జరిగిందని, గిరి ప్రదక్షిణ అత్యంత శ్రద్ధా భక్తులతో జరిగిందని తెలిపారు. మహిళల పట్ల అసెంబ్లీలో కానీ, బైట కానీ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎవరినైయినా సరే రాజకీయాల నుండి శాశ్వతంగా తొలగించాలని అన్నారు. ఈ మధ్య ఒకరిద్దరు మహిళా ఎమ్మెల్యేలను, మహిళలని చూడకుండా అతి దారుణమైన వ్యాఖ్యలు చెయ్యడం బాధాకరమని అన్నారు. మీ పైశాచిక ఆనందం కోసం, ఒక బ్రేకింగ్ కోసం బూతులు సైతం మాట్లాడటం ఎంతవరకు సమంజశమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వరంగా స్కూల్, కాలేజీలు ఎంతో విద్య విధానంలో ఎంతో పురోగతి సాదించమని, విద్యార్థిని విద్యార్థుల విద్య విధానంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు తెలిపారు.

# పేటలో ఘనంగా బోడపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు





**పాయకరావుపేట పెన్ పవర్ జూలై 12:** పాయకరావుపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బోడపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న నాయకులు బోరపాటి శ్రీను మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అనితమ సారధ్యంలో మరింత ఉన్నత పదంలో కైవసం చేసుకోవాలని తెలిపారు అదేవిధంగా కేరి అన్న యూత్ సభ్యులు మాట్లాడుతూ అందర్నీ చిరునవ్వుతో పలకరించి వ్యక్తి బోడుపాటి శ్రీను అని ఎవరికి ఆపద వచ్చినా ముందుండి తనకున్నంతలో సహాయం చేసే మనస్తత్వం కలిగిన నాయకులు బోనపాటి శ్రీను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, మల్లిపెద్ది సతీష్, మంజులూరు దుర్గాప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్సీ సెల్ నాయకులు సాంబారు సత్యనారాయణ, న్యాయవాది నెలపర్తి నాగేశ్వరరావు, మందులు కనక,వర్షాల మురళి, చందు, కుంచే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం అధికారులకు కనిపించదా




పెన్ పవర్
ఎనిమిది నెలల తర్వాత కళ్ళు తెరిచిన అధికారులు


పెన్ పవర్
పశువుల జాగా లో,, "పెద్దల పాగ"

- అక్రమ నిర్మాణాల తొలగింపులోఅధికారుల స్వార్థం
- ఎనిమిది నెలల క్రితం నిర్మించిన నిర్మాణాలను తొలగించిన అధికారులు
- రెండు నెలల క్రితం నిర్మించిన ఇంటిపై ఎందుకు ఇంత ప్రేమ "మహేషా,,

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 11:** తూర్పు నియోజకవర్గం 11వ వార్డు రామకృష్ణాపురంలో పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్న అధికారులు. ప్రభుత్వ భూములలో అక్రమ నిన్న నిర్మాణాల తొలగింపులో స్వార్థం. రామకృష్ణాపురం లో గత నెలలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులకు అదే సమయంలో సమీపంలో ప్రభుత్వ భూమిలో ఉన్న అనధికార నిర్మాణాలను పశువుల కొట్టాలను తొలగించిన అధికారులకు ప్రక్కనే ఉన్న అనధికార నిర్మాణం కనిపించిన చూసి చూడనట్లు వ్యవహరించి అక్రమ నిర్మాణానికి కొమ్ముకాశారు.
8 నెలల క్రితం అనధికారంగా నిర్మించారు అంటూ మూడు ఇంటి నిర్మాణాలను అధికారులు తొలగించి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆ ఇంటిలో నివసిస్తున్న వారు ఇంటిని కోల్పోయి వీధిని పడ్డ కుటుంబాలు కాలాన్ని వెల్లబుచ్చుచున్న సమయంలో సమీపంలో అప్పటికి నెల క్రితం నిర్మించిన నిర్మాణాన్ని తొలగించకాపోవడం అధికారులు తీరును స్థానికులుతప్పుపడుతున్నారు11వ సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ మహేష్,నిర్మాణాలపై అత్యుత్సాహం చూపించి అతని హయాంలోనూ నిర్మించిన మూడు ఇంటి నిర్మాణాలు అతనికి తెలియకుండా జరిగినవి కావు. ఆ ఇంటి నిర్మాణాలను మొదట్లోనే అడ్డుకున్నట్లయితే ఆర్థికంగా వారు నష్టపోయేవారు కాదని, నెలరోజుల క్రితం నిర్మించిన నిర్మాణాన్ని కాపాడడంలో అధికారులు అత్యుత్సాహం కనపరుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.
బుధవారం రామకృష్ణాపురం లో ప్రభుత్వ భూమితో అక్రమ నిర్మాణాలను పశువుల కొట్టాలని తొలగించిన జీవీఎంసీ అధికారులకు సమీపంలో నెలరోజుల క్రితం నిర్మించిన నిర్మాణం కనిపించకపోవడం విడ్డూరం.ఈ నిర్మాణం వెనుక లావాదేవీలు జరిగినట్లు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు కూల్చివేసిన మూడు ఇళ్ల నిర్మాణాలు దారులకు న్యాయం చేయాలని తమ ఇళ్ళను తిరిగి నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు.ను అధికారులను బాధితులు కోరుతున్నారు.





# వెంకటాద్రిపాలెం దాతలకు ధన్యవాదాలు

## మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి






**కందుకూరు పెన్ పవర్, జూలై 11**
పాఠశాల అభివృద్ధికి వెంకటాద్రిపాలెం దాతల సహకారం ఎప్పుడూ ఉందని వారికి సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వెంకటాద్రి పాలెం జనరల్ మోడల్ ప్రైమరి పాఠశాల కు ఆ గ్రామానికి చెందిన ధాత రావూరి వెంకటేశ్వర్లు తండ్రి హనుమయ్య రూ. 10,000 విలువ చేసే రాక్ లు బహుకరించారు. ఇదే పాఠశాల లో సరస్వతీ విగ్రహం కూడా ఈయన నిర్మించడం అభినందనీయమని సుబ్బారెడ్డి అన్నారు. అనంతరం రావూరి వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన రావూరి కొండయ్య (సిఎ) పాఠశాల లో వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అడిగిన వెంటనే విద్యార్థులు ఆడుకోవడానికి ప్లేస్టేషన్ 2,00,000 నిర్మించారు. మండల విద్యాశాఖ సుబ్బారెడ్డి ప్రారంభించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సౌకర్యాలలో ముందుంటున్నట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు




**కందుకూరు పెన్ పవర్, జూలై 11:**
వలేటివారిపాలెం చుండి పంచాయతీ కాకర్ల పాలెం గ్రామానికి చెందిన బెజవాడ పురుషోత్తం, అమృతమ్మ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబోతుల అంకయ్య, బోడ రమణయ్య, నల్లబోతుల కొండలరావు ఇతర నాయకులు పాల్గొన్నారు

# శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్సిసి క్యాడెట్స్‌ను అభినందించిన సుబేదార్



**కందుకూరు పెన్ పవర్,జూలై 11**
పట్టణంలోని శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ లో 1878 ఎన్సిసి 34బి ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు- 34బి ఎన్సిసి వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో త్రిబుల్ ఐటీ ఒంగోలు వారు నిర్వహించిన "బి" సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ లో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ ఎన్సిసి క్యాడెట్స్ 32 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన మాస్ డ్రిల్ ,రైఫిల్ డీల్, మాస్ రీడింగ్, మొదలగు పరీక్షలలో అత్యున్నతమైన ప్రదర్శన కనపరిచి 32 మంది 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఈరోజు జరిగిన అభినందన కార్యక్రమంలో హవల్దార్ సుధీర్ కుమార్ హబల్దర్ గోపాలకృష్ణ బి సర్టిఫికెట్స్ కు ఇస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ ఉన్న భాస్కర రావు మాట్లాడుతూ మా కళాశాల ఎన్సిసి క్యాడెట్స్ మంచి క్రమశిక్షణతో ఉన్నత విలువలతో శ్రీ వివేకా కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింత పెంచే విధంగా ఉత్తీర్ణత సాధించారని తెలియజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, బి శ్రీనివాసులు, ఎన్సిసి ఆఫీసర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

**కందుకూరు పెన్ పవర్, జూలై 11**
చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరిపాల సాధ్యమవుతుందని టిడిపి కందుకూరు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నరిశెట్టివారిపాలెం గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరుగుతూ తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసులు, గుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా హౌస్ ఇనాగరేషన్






**కందుకూరు పెన్ పవర్, జూలై 11**
పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం హౌస్ ఇనాగరేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇంగ్లీష్ ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్స్ గా నియమించి..విద్యార్థుల కు స్పోకెన్ ఇంగ్లీష్ ప్రతిభను పెంచే విధంగా విద్యార్థులను నాలుగు హౌసెస్ గా విభజించారు. ఈ సందర్భంగా..బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాసించే ఇంగ్లీషు భాషలోని ప్రతిభను విద్యార్థులు సాధించాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి. బాలభాస్కర రావు మాట్లాడుతూ హౌస్ సిస్టం కాయిన్ సిస్టం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడుతున్నారని,అంతే కాకుండా విద్యార్థులకి క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతిలో ఘనంగా ఈఈపి



**కందుకూరు పెన్ పవర్, జూలై 11**
పట్టణంలోనిశ్రీ సంస్కృతి స్కూల్ లో స్పీకింగ్ ట్రీ వారి ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ కావ్య చే ఈఈపి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారి వారి హౌస్ నేమ్స్ ప్రకారం క్విజ్ పోగ్రామ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొంకా చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల భవిష్యత్తుకై జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ ప్రావీణ్యతను విద్యార్థుల మేధస్సును పదునుచేసేవిధంగా వారు భవిష్యత్ లో రాయబోయే కాంపిటేటివ్ పరీక్షలకు సన్నద్ధ మయ్యేల, విద్యార్థులకు ఇలాంటివి భవిష్యత్తుకు దోహదపడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సురేంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, కోఆర్డినేటర్ శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**
జెడ్ పి కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, శివప్రసాద్ కాలనీ , కొత్త డొంక తదితర ప్రాంతాలలో శనివారం ఉదయం 10 గం నుండి సాయంత్రం 4 గం వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# శ్రీ గాయత్రి ఒలంపియాడ్ లో ఉత్సాభరితంగా న్యూట్రిఫన్





**కందుకూరు పెన్ పవర్, జూలై 11**
శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్ నేడు తమ ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఎంతో ఉత్సాహభరితంగా ఆకట్టుకునే "న్యూట్రి-ఫన్" కార్యకలాపాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన ఆహారం పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించబడింది అని అన్నారు. పిల్లలు పండ్ల థీమ్ ఆధారంగా రూపొందించిన ఫ్యాన్సీ దుస్తుల్లో బడికి హాజరయ్యారు, దీని ద్వారా పాఠశాల వాతావరణం రంగులమయం సృజనాత్మకంగా మారింది. ఈ ప్రత్యేక దుస్తులను తల్లిదండ్రులే ఎంతో ప్రేమగా తయారుచేసారు.



పాఠశాల కార్యక్రమాన్ని గుండెతో ఆదరించి, తమ పిల్లలను ప్రోత్సహించారు. ఇలాంటి అద్భుత దుస్తుల్లో చిన్నారుల సమూహం ఆనందభరితంగా, పండుగలా ఉత్సాహంగా కనిపించింది. ఈ కార్యక్రమం పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటు, ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను కూడా గుర్తుచేసింది.శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్ తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సహకార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## బీసీ బాలుర హాస్టల్‌లో వసతుల పరిశీలన

**కందుకూరు పెన్ పవర్, జూలై 11:**
కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఓవి రోడ్డులో గల బీసీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను, గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న భోజన నాణ్యత, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, భోజనం నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## ఈరోజు ఉదయం 7గం.నుండి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం

డి. కృష్ణారెడ్డి విద్యుత్ శాఖ ఏడి.



**పామూరు, పెన్ పవర్, జూలై11**

విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా పామూరు మరియు బొట్లగూడూరు గ్రామ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా ఈ రోజు ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏడి. డి. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

## సైబర్ నేరలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**-సిఐ సుబ్బారావు**





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

విద్యార్థులు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని మార్కాపురం సిఐ సుబ్బారావు తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మార్కాపురం లోని కమల హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థినులు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు,మహిళలు యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సైదాబాబు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాచారం ఎంతో గోప్యంగా ఉంచాలి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

సిమ్ కంపెనీలు వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని మార్కాపురం సీఐ సుబ్బారావు సూచించారు. పట్టణంలోని జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సిఐ సుబ్బారావు పాల్గొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువైపోయాయని చెప్పారు. ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.




# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు

### ప్రపంచ జనాభా దినోత్సవం 2025 థీమ్ "ఒక న్యాయమైన,ఆశాజనకమయిన ప్రపంచం యువతకు వారు కోరుకున్న కుటుంబాలను సృష్టించే అధికారాన్నికల్పించడం"

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 11**

కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం. అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి పేర్కొన్నారు ప్రపంచ దినోత్సవ 2025 సందర్భంగా జనవిజ్ఞాన వేదికలో జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని మాట్లాడుతూ భూమి మీదకు వచ్చే ప్రతి మనిషి మానవ వనరు. అంతేకాకుండా ఆదేశ అభివృద్ధికి బలము అన్నారు. జనాభా అధికంగా పెరిగితే ఆహార భద్రత, ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయని .అంతేకాకుండా సహజ వనరుల వినియోగము పెరిగి పర్యావరణము దెబ్బతిని తద్వారా మానవాళి వినాశనానికి చేరుతుందన్నారు. ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగిందని. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదన్నారు.ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయన్నారు. 1987 "జూలై 11"న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుందని. ఆరోజును "ప్రపంచ జనాభా దినం"గా ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. నానాటికి పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాల ను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే "ప్రపంచ జనాభా దినోత్సవ" ఆశయం అన్నారు. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపిందన్నారు. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొందన్నారు. కాగా... అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా... చైనా, భారత్‌లు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడిందని. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపిందని.భూ మండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈఉత్సవ ముఖ్యోద్దేశం అన్నారు. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనదని. మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జలధ సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదన్నారు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదన్నారు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడని. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలిదానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదన్నారు.

జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నదని. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై... ఇంతింతై... అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది? భూమి ఎంతని మోస్తుంది? పర్యావరణ, వాతావరణ,



వనరుల స్థితిగతులు ఏవౌతాయి? ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది? అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం అన్నారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభావల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలని. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయన్నారు. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలయ్యాని తెలిపారు.



హద్దూ, అదుపులేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుందన్నారు. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారని. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమిమీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారన్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నదని. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటేనన్నారు ఇంకో వాస్తవము గత పదేళ్ళ కాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం అన్నారు. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారింకంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించిందన్నారు. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకవాలని లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదన్నారు.2024లో ప్రపంచ జనాభా 8.1బిలియన్స్ గా వుందని. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమేనన్నారు. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసిందని, అయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయినాము. కారణాలు అనేకం కావచ్చు. ముఖ్యమైనవిగా పేర్కొనాల్సినవి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం. ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం. ఇదే విషయంలో 1976లో భారత్‌లో (పాపులేషన్ కంట్రోల్ పాలసి) జనాభా నియంత్రణ పథకాన్ని అమలులోకి తెచ్చారన్నారు. దీనివల్ల జనాభాను మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం. ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగిందన్నారు. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదని. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలని. 'ఒక బిడ్డ ముద్దు – రెండోది వద్దు' అన్న నినాదం అక్షర సత్యాన్ని చేయాలన్నారు. స్త్రీ సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను పోషించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయం అన్నారు. ముఖ్యంగా యువతరం నడుం కట్టాలని జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ బాంబుగా కాక మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి వందకోట్ల మార్గాలున్నాయని అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదన్నారు. 2025లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నప్పుడు, ప్రతి వ్యక్తికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండే, హక్కులు గౌరవించబడే , స్థిరమైన అభివృద్ధి సాధించబడే ప్రపంచాన్ని మనం ఊహించుకుంచు కోవాలన్నారు. ఈ దిశగా పాలకులు కృషి చేయాలని.జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుందన్నారు. భూమాత భారం తగ్గుతుందని.కరోనా కారణంగా 2021లో చేపట్ట వలసిన జనాభా లెక్కల నిర్వహణ జరగలేదు. అందువల్ల ప్రస్తుత దేశ జనాభా వివరాలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేవు.వనరులను పెంచుకోకపోతే పెరుగుతున్న జనాభాకు, సహజ వనరులకు మధ్య సమతుల్యత దెబ్బతింటుంది.కొన్ని దేశాల్లో జనాభా పెరుగుతుండగా, మరికొన్ని దేశాల్లో జనాభా తగ్గుతుందన్నారు. జనాభా పెరుగుతున్న ఆఫ్రికా దేశాలు పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో సతమతం అవుతున్నాయని,.కుటుంబ నియంత్రణ పాటించడం, స్త్రీ విద్యకు ప్రోత్సాహం, సహజ వనరులని కాపాడు కోవడం వంటి ద్వారా పెరుదలకు కొన్ని పరిష్కార మార్గాలు చూపవచ్చునన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలను మానుకోండి

### లూనా జబీన్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు.



**పామూరు,పెన్ పవర్ ,జూలై11**

స్త్రీ లేనిదే జననం లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు సృష్టే లేదని అంటారు. మనమందరం అలాగే భావిస్తాం. కానీ కొంతమంది వైసీపీ పార్టీ నాయకులు స్త్రీ ని అగౌరవపరచనిదే మా పార్టీయే లేదనే తీరులో ముందుకువెళ్తున్నారని పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ లూనా జబీన్ అన్నారు. ఆమె మాట్లాడుతూ కొవ్వూరులో ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న ఒక వైసీపీ నాయకుడు చెల్లి వరుస అయిన కొవ్వూరు శాసనసభ్యురాలు అయినా ప్రశాంతి రెడ్డి ని ఎంతో దారుణంగా మాట్లాడిన సంఘటనను మనం చూశాం. పెద్ద వయసుర్రాలైన ఒక మహిళ గురించి అంత నీచంగా మాట్లాడటం యావత్ సమాజం ఖండిరచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. వైద్య, విద్య, మహిళలు ముందుంటున్నారు. కానీ రాజకీయాలలో మహిళలు తక్కువగా ముందుకు వస్తున్నారు. మాలాంటివారు రాజకీయాలలోకి వస్తున్నారంటే వారు ఒకరితో తిట్టించుకోవడానికో.. లేదంటే మా క్యారెక్టర్ గురించి మాట్లాడుతుంటే ఊరికనే ఉండడానికో మేము రాజకీయాల్లోకి రావడం లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేయడానికే మేము రాజకీయంలోకి వచ్చాం. అలాగే ప్రజాసేవ చేయడానికే రాజకీయాలలో ఉన్నామని లూనా జబీన్ అన్నారు. తెలుగుదేశం పార్టీని చూస్తే ఎవరైనా సోషల్ మీడియాలో ప్రక్కపార్టీ మహిళలపై చిన్నపోస్టు చేసినా సరే చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ వారు. అదీ తెలుగుదేశం పార్టీ యొక్క గొప్పతనం. ఆనాడు ఎన్‌టి రామారావు నుండి ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. మహిళలకు మొట్టమొదట స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. మహిళలకు సమాన హక్కును కల్పించింది తెలుగుదేశం పార్టీ. మహిళలు ఎన్ని కష్టాలైనా ఓర్చుకుంటారు. ఎన్ని బాధలనైనా తట్టుకుంటాము. కానీ క్యారెక్టర్ గురించి మాట్లాడితే మాత్రం ఆదిపరాశక్తిగా మారతారని లూనా జబీన్ అన్నారు.

## దేశం కోసం మధ్యవర్తిత్వంపై అవగాహన





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశముల ప్రకారం దేశం కోసం మధ్యవర్తిత్వం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మార్కాపూరం కోర్టుల ప్రాంగణం మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. న్యాయపరమైన అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా స్టాల్ ను మార్కాపురం అడిషన్ జూనియర్ సివిల్ జర్జీ యం. బాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవటం కోసం మధ్యవర్తిత్వమునకు చాలా ప్రాధాన్యత ఏర్పడిందని అన్నారు.కోర్టు లో నందు యుసఫ్ అలీ, హరికృష్ణ, మహబూబ్ వలి, శివ శంకర్ రెడ్డిలు ఇరు పార్టీలతో సమన్వయమును ఏర్పరచడంతో పాటు మధ్యవర్తులు పోషించవలసిన పాత్రను తెలియజేశారు. అర్జీదారులు ఈ అవకాశమును మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులకు ఉపయోగించుకోవలసినదిగా జడ్జి లు తెలియజేశారు .ఈ సందర్భంగా వన్ – కే వాక్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా ఆషాడ సారె వేడుకలు

## - శాకాంబరీ దేవి అలంకారం తో దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి అమ్మవారు
## - వాసవి అమ్మవారికి గోరింటాకు, సారె,లక్ష మల్లెలు సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి
## - అమ్మవారి ఆషాడ మొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 11**

ఆశాడమాసం సందర్భంగా శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకారం,లక్ష మల్లెల పూజ; వైభవంగా; నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి,శిద్దా సుధావళి,శిద్దా కుటుంబ సభ్యులు నేతృత్వంలో జరిగిన గోరింటాకు పండుగలో అమ్మవారి శాకాంబరీ అలంకార వేడుకలలో ; మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు.ఆశాడమాసం శుక్రవారం; జరిగిన గోరింటాకు పండుగ,శాకాంబరీ అలంకారం, లక్ష మల్లెల పూజ; సందర్భంగా చీమకుర్తి, దర్శి మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గోరింటాకు పండగ; విశిష్టతను గురించి తలియచెప్పే రీతిలో పండగ నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా శుక్రవారం; ఉదయం శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసివున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు,విశేష కుంకుమ అర్చన విశేష పూల అలంకారాలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు తో శ్రీ వాసవి అమ్మవారి అలంకరణ, శాకాంబరీ అలంకారంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శాకాంబరీ దేవి; అలంకారంతో శ్రీ వాసవి అమ్మవారు నయన మనోహరంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆశాడ సారె వేడుకలు పునస్కరించు కొని; చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శుక్రవారం; జరిగిన శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకార వేడుకలలో; మాజీమంత్రి శిద్దా రాఘవరావు , శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.వివిధ రకాల,కూరగాయలతో ,అమ్మవారికి ఇష్టకరమైన పదార్థాలతో పాటు శిద్దా లక్ష్మీ పద్మావతి,సువాసినిలతో కలసి గోరింటాకు స్వయంగా రుబ్బి అమ్మవారికి చీర, రవికే, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు 108 రకాల పదార్థాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి మహా హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవి అమ్మవారి కీర్తనలతో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్ష్యాత్తూ పెనుగొండ శ్రీ వాసవి అమ్మవారి క్షేత్రం తలపించింది,జై వాసవి నినాదంతో శ్రీ హరిహర క్షేత్రంలో భక్త జనసంద్రంగా మారింది.పూజ కార్యక్రమం అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదాలు అందచేశారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు,శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా జయశ్రీ,శిద్దా పుష్పాలత,శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా;అధ్యక్షురాలు సువర్ణ,పల్లపోతు పద్మ, అరుణ,ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు,ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ,హరి వెంకట కుమారా చార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## లోతువానిగుంట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ




**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 11**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని లోతువానిగుంట ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని భూపయ్య కాలనీ,బీడీ కాలనీ,లోతువాని గుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లోతవానిగుంటలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువ అయిన విన్నమాల కాలువ చెత్తా,చెదారాలు,పిచ్చి మొక్కలతో నిండి అస్తవ్యస్తంగా ఉండడంతో డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.అలాగే స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగ్గా లేదని వివరించారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా విన్నమాల కాలవ, స్మశానవాటిక దారిలను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విన్నమాల కాలువ పూడిక తీయించడం తోపాటు స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,నాయకులు వినుకొండ ధనంజయ, జువ్వలపాటి మస్తాన్,బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్,పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు, చేవూరు చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి - మంత్రి గొట్టిపాటి రవికుమార్

### లాభసాటి వ్యవసాయంతోనే అన్నదాతలకు మేలు జరుగుతుంది -సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో డ్రోన్ల పంపిణీ





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 11**

ఎన్నికల ముందు చెప్పిన విధంగా హామీలను అమలు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పనవీ ఎన్నో చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం కనిగిరిలో సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కనిగిరి, చంద్రశేఖరపురం, వెలిగండ్ల మండలాల రైతుల కోసం మూడు డ్రోన్లను అందజేశారు. ఒక్కో డ్రోన్ విలువ రూ.10 లక్షలు ఉంటుందని, ఇందులో 8 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయంలో ఆధునికతను అందిపుచ్చుకుని లబ్ధి పొందాలని సూచించారు. లాభసాటి వ్యవసాయంతోనే రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లబ్ధిదారులతో సమావేశమైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీలు, సంక్షేమ పథకాల అమల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే ఆరోగ్య శ్రీ పథకంలో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 400 కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి పేదల ఆరోగ్యం పట్ల ఉన్న చిత్త శుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ వినియోగం ప్రతి ఏడాది 6 నుంచి 8 శాతానికి పెరుగుతున్నా అందుకు తగిన విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చేనేత, పవర్ లూమ్స్ కు ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. బార్బర్ షాపులకు కూడా త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటలు నిరంతర విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లు, కొత్త లైన్లు వేస్తున్నట్లు చెప్పారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ పథకంలో రాష్ట్ర ప్రజలు భాగమవ్వాలని పిలుపునిచ్చారు. సోలార్ విద్యుత్ వల్ల కరెంట్ బిల్లులు తగ్గడంతో పాటు పవర్ లాసెస్ కూడా అదుపులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## వీఆర్వోలు, విఏఏలకు శిక్షణా కార్యక్రమం

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 11**

ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే మరింత ఖచ్చితంగా పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలు, విధి విధానాలు అమల్లోకి తీసుకొని రావడం జరిగిందని తహసిల్దార్ చిరంజీవి తెలిపారు. శుక్రవారం వీఆర్వోలు, విఏఏలకు అవగాహన శిక్షణ కార్యక్రమం మండల తహసిల్దార్ వ్యవసాయ అధికారిని విధివిధానాల గురించి వివరించాడు. ఈ సందర్భంగా తహసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ పొలం గట్ల మీద ఉన్న చెట్లు, సాగు చేసిన పంట సర్వే నూతన విధానంను అమల్లోకి తేవడం జరిగిందన్నారు, వ్యవసాయేతర భూములు, ప్రభుత్వ భూములు తొలగింపు, పంట వేయని బీడు భూములు నూతన వర్గీకరణ, అభ్యంతర భూములలో పంట సర్వే నమోదు చేయరాదని. తెలిపారు. పంట ఉన్న లేకపోయినా వంద శాతం పంట నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. రైతు సాగు చేసిన పంట రకం మాత్రమే నమోదు చేయాలనీ సూచించారు. గత సంవత్సరం బహు వార్షిక, ద్వివర్షిక పంటలు ఫార్వర్డ్ ఆప్షన్ ఖరీఫ్ 2025 నుండిరద్దు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఫీల్డ్ సర్వే చేసి అనుమతించబడిన 20 మీటర్ల జియో ఫెన్సింగ్ లో ఫోటో తీయవలెను. లంక, ఏపీఐఐసీ వంటి భూముల్లో సాగు చేసిన పంటల సర్వే నమోదు జాయింట్ కలెక్టర్ అనుమతి తర్వాతనే ఈ పంట నమోదు చేయవలనీ అన్నారు. అదేవిధంగా తప్పుగా విస్తీర్ణం నమోదు చేసిన, తప్పు పంట మరియు వెరైటీ నమోదు చేసిన, 100% ఈ పంట నమోదు చేయకపోయినా తీవ్రంగా పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అధికారులందరూ ఈ పంట నమోదు ప్రక్రియలో పాటించవలసిన నియమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ , ఉద్యానవన అధికారి రమేష్, మార్కాపురం మండల వీఆర్వోలు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు 'గ్రీన్ పాస్ పోర్టులు'.. కూటమి వినూత్న కార్యక్రమం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మూడేళ్లలో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. గురువారం నిర్వహించిన మెగా పేటీఎంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్కను పంపిణీ చేయనుంది. ఆ మొక్కతోపాటు గ్రీన్ పాసుపోర్టు ఒకటి అందజేసింది. ఈ పాసుపోర్టులో విద్యార్థి వివరాలతోపాటు ఆ విద్యార్థికి అందజేసిన మొక్క పేరు, అది నాటిన ప్రదేశం, మూడు నెలలకు ఒకసారి దాని పురోగతిని నమోదు చేయాలని ఆదేశించింది. విద్యార్థులకు సామాజిక బాధ్యత అలవరడంతోపాటు పచ్చదనం పెరిగేలా ఈ పథకానికి రూపకల్పన చేసింది. మెగా పేటీఎం కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమైన ఉపాధ్యాయులు మొక్కలు పెంపకంపైనా వారితో చర్చించారు. 4వ తరగతి నుంచి ఆపై తరగతుల వారికి ఈ బాధ్యతను అప్పగించింది. విద్యార్థులు మొక్కలు పెంచడం ద్వారా ఐదు మార్కులు పొందనున్నారని ప్రభుత్వం తెలిపింది. విద్యార్థులు మొక్కలను ఎలా పెంచుతున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా గ్రీన్ కార్డులను తయారు చేయించిన ప్రభుత్వం వాటిపై ఉపాధ్యాయులు ఏటా రెండు సార్లు సంతకాలు చేయాలని సూచించింది. 'మొక్క పెరుగుదలతో నా ప్రయాణం' అనే క్యాప్షన్ తో తయారు చేసిన గ్రీన్ కార్డులు విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'అమ్మ పేరుతో ఒక మొక్క' స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు చెబుతున్నారు.

# 'కృతజ్ఞతలు'.. రాజీనామా ఆమోదంపై రాజాసింగ్ రియాక్షన్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి తాను చేసిన రాజీనామాను హైకమాండ్ ఆమోదించడం పట్ల.. తెలంగాణ కమలం పార్టీ నాయకు డు, ఫైర్‌బ్రాండ్, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. – కృతజ్ఞతలు – అంటూ.. ఆయన పోస్టు చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఆయన తన ఫ్యూచర్ ప్లాన్‌ను పేర్కొన్నారు. తాను హిందూత్వ కోసమే పుట్టానని.. తన చివరి శ్వాసవరకు కూడా హిందూత్వ కోసమే పనిచేస్తానని తెలిపారు. 11 సంవత్సరాల కిందట తొలిసారి తాను బీజేపీలో చేరానని.. అనేక ఇబ్బందులు పడ్డా.. హిందూత్వ కోసం పనిచేశానని రాజా సింగ్ తెలిపారు. పార్టీ తనకు మూడు సార్లు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిందన్న ఆయన ఘోషా మహల్ ప్రజలు తనను మూడు సార్లూ గెలిపించారని.. పేర్కొన్నారు. తనకు మూడుసార్లు టికెట్ ఇవ్వడం పట్ల బీజేపీ జాతీయ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాను చేసిన రాజీనామాను ఆమోదించడం పట్ల తనకు బాధలేదన్నారు. అయితే.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలన్నదే తన లక్ష్యమని.. ఈక్రమంలో ఎంతో మంది కార్యకర్తలు..అలుపెరుగ కుండా పనిచేస్తున్నారని.. ఈ విషయాన్ని జాతీయ నాయకత్వానికి తెలియజేయాలన్న ఉద్దేశమే తనకు ఉందన్నారు. కానీ.. ఆ పనిచేయలేక పోయానన్నారు. తాను పదవుల కోసం.. అధికారం కోసం పార్టీని వదులు కోలేదని చెప్పారు. చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే పనిచేస్తానని తెలిపారు. తాను హిందువుగా పుట్టినందుకు.. ఆ సమాజం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు.

**ఇలాంటి ఫైర్ ఉంటుందా?**

రాష్ట్ర విభజన నేపథ్యంలో బీజేపీలో చేరిన రాజాసింగ్ అప్పటి వరకు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకుడిగా వ్యవహరిం చారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో వరుస విజయాలు దక్కించుకున్నారు. ఒకానొక సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఒక్కరే బీజేపీ తరఫున విజయం సాధించారు. అయినా.. అసెంబ్లీలోబలమైన వాణి వినిపించారు. ఫైర్ బ్రాండ్ రాజకీయాలను బీజేపీకి పరిచయం చేసిన ఘనత కూడా ఆయనదే. అంతేకాదు.. విషయం ఏదైనా తనదైన శైలిలో విరుచుకుపడడం, ఏటికి ఎదురీడడం రాజా స్టయిల్. రాజకీయాల్లో నాయకులు ఎంతో మంది వస్తుంటారు..పోతుంటారు. పార్టీల్లోనూ అంతే. కానీ.. రాజాసింగ్ వంటి ముక్కుసూటి నాయకుడు.. ఫైర్ ఉన్న నేతలు లభించడమే కాదు.. వారిని తట్టుకోవడం కూడా.. పార్టీలకు కష్టమే!. ఇదే.. రాజా రాజకీయాలకు ఒకరకంగా ప్లస్ అయితే.. మరికొన్ని రకాలుగా మైనస్ అయిందనేది పరిశీలకులు చెబుతున్న మాట.

# ఐటీ, రియల్ ఎస్టేట్ బూమ్‌తో ఈ జిల్లాకు వలసల వెల్లువ

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుండగా జిల్లా జనాభా గణనీయంగా పెరుగుతోంది. రాష్ట్రంలో పారిశ్రామికంగా, రియల్ ఎస్టేట్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో రంగారెడ్డి ముందు వరుసలో నిలుస్తోంది. ఇదే కారణంగా ఇక్కడ నివాసానికి వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువవుతోంది.

**2011 నుంచి ఇప్పటి దాకా జనాభా పెరుగుదల**

2011 జనాభా లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో మొత్తం 24,46,265 మంది నివసించేవారు. వీరిలో 12,54,184 మంది పురుషులు కాగా, 11,92,081 మంది మహిళలు. కానీ ఆ తర్వాతి సంవత్సరాల్లో జిల్లా అభివృద్ధి చెందడం, ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల జనాభా విపరీతంగా పెరిగింది. 2023 నవంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తాజా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 18 ఏళ్లు పైబడిన ఓటర్ల సంఖ్య ఏకంగా 35,23,219 కు చేరింది. ఇది చూసినప్పుడు మొత్తం జనాభా 48 లక్షల వరకు చేరిందని జనగణన నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వలసలతో వేగంగా పెరుగుతున్న జిల్లా**

హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న ఈ జిల్లాలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు పెరిగాయి. దీంతో ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడకు వలస వస్తున్నారు. అంతేకాదు హౌసింగ్ ప్రాజెక్టులు, అపార్ట్‌మెంట్ల బూమ్ కారణంగా రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ఇవన్నీ కలిసే జిల్లాలో జనాభా వేగంగా పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# తప్పుకోవాలంటున్న ఆర్ఎస్ఎస్...మోడీ గురించేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ షార్ట్ కట్ లో ఆర్ఎస్ఎస్. వందేళ్ళ ఈ సంస్థకు ఎన్నో అంగాలు ఉన్నాయి అందులో రాజకీయ అంగమే బీజేపీ. బీజేపీ విధి విధానాలను శాసించేది ఆర్ఎస్ఎస్ అన్నది అంతా అంటారు. ఈ రోజున బీజేపీలో ఉన్న కీలక నాయకులు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షా, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్, తెలుగు నాట చూస్తే వెంకయ్యనాయుడు, కిషన్ రెడ్డి వంటి వారు అంతా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే. ఆర్ఎస్ఎస్ అంటే మార్గదర్శిగా బీజేపీ భావిస్తుంది. అలాంటి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళు నిండిన వారు రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఆయన కామెంట్స్ చేశారు. వయసు ఏడున్నర పదులు దాటితే ఆ నాయకులు ఇక విశ్రాంతి తీసుకోవాలని కొత్త వారిని బాధ్యతలు అప్పగించాలని మోహన్ భగవత్ అన్నారు.

మనకు ఎవరైనా 75 ఏళ్ళ వయసు వచ్చిందని శాలువా కప్పారు అంటే ఇక గౌరవంగా తప్పుకోమని అర్ధమని కూడా ఆయన చెప్పారు. వయసు పెరిగాక రాజకీయ నాయకులు హుందాగా తప్పుకోవాలని ఇతరులకు దారి చూపించాలని ఆయన కోరారు. ఆయన ఈ విధంగా చేసిన కామెంట్స్ ఇపుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఎందుకంటే ఆయన జనరల్ గా అన్నా కూడా అందరి కంటే ఎక్కువగా బీజేపీకే అవి వర్తిస్తాయని అంటున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆయన మార్గదర్శకత్వం చేసేది బీజేపీకే కాబట్టి ఆ పార్టీ నాయకులకే ఈ వ్యాఖ్యలు శిరోధార్యంగా ఉండాల్సి ఉంటుందని అన్నారు.

ఈఅ మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఒక్కసారి పరిశీలిస్తే కనుక ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారా అంటూ అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. నరేంద్ర మోడీ ప్రస్తుతం వయసు 74 ఏళ్ళు. ఈ ఏడాది సెప్టెంబర్ 17తో ఆయనకు 75 ఏళ్ళు నిండుతాయి. అంటే ఆ ఏజ్ వచ్చాక స్వయంగా మోడీ ప్రధాని పీఠం నుంచి తప్పుకుని ఇతరులకు అది అప్పగించాలని పరోక్షంగా సూచించారా అన్న చర్చ అయితే సాగుతోంది. అయితే ఈ విషయంలో బీజేపీ నేతలు మాత్రం జనరల్ గా చేసిన వ్యాఖ్యలుగానే చూస్తున్నారు. ఇక బీజేపీలో చూస్తే చాలా మంది నాయకులను 75 ఏళ్ళు మీరారు అని లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయించకుండా గతంలో తప్పించారు అని గుర్తు చేస్తున్నారు. బీజేపీ ఈ రోజున ఈ రూపంలో ఉంది అంటే దానికి అన్ని విధాలుగా నారూ నీరూ పోసిన వరిష్ట నేత ఎల్ కే అద్వానీని 75 దాటారు అనే 2019లో లోక్ సభ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని అంటున్నారు. అలాగే మరో సీనియర్ నేత బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు అయిన మురళీ మనోహర్ జోషీ విషయంలోనూ పక్కన పెట్టారని అంటున్నారు. ఇలా చాలా మందిని వయసు కారణంగా పార్టీ సేవలకు దూరంగా ఉంచిన ఈ నిబంధన ఇపుడు బీజేపీలో నడుస్తోందా అంటే లేదని అన్న వారే ఎక్కువగా ఉన్నారు. మోడీతోనే బీజేపీ అన్నట్లుగా ఇపుడు పరిస్థితి ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే మోడీయే బీజేపీ అన్నట్లుగా కూడా ఉందని అంటారు. దాంతో మోడీకి ఈ నిబంధన వర్తించదని అంటున్న వారూ ఉన్నారు. అంతే కాదు బీజేపీలో వయసు నిబంధన ఏదీ లేదని చెబుతున్నారు.

అయితే మోహన్ భగవత్ అన్నది మాత్రం అందరి గురించేనా లేక మోడీ గురించా అన్నది అయితే చర్చగా ఉంది. బీజేపీలో ఒకనాడు 75 ఏళ్ళ విధానం అమలు చేసి ఇపుడు కాదు మాకు లేదు అంటే దానిని సమర్ధించుకోవడమూ కష్టమే అని అంటున్నారు. మోడీ ఇప్పటికే మూడు సార్లు ప్రధానిగా ఉన్నారు. అయితే ఆయనకు ఈ టెర్మ్ లో అయితే మధ్యలో విరమించుకోవడం వంటిది ఉండకపోయినా 2029 నాటికి మాత్రం ఆయన ప్రధాని అభ్యర్ధి కారు అన్నది చెప్పాలన్నదే ఈ వ్యాఖ్యల ఉద్దేశ్యమా అని కూడా విశ్లేషించేవారు ఉన్నారు. ఏది ఏమైనా మోడీ మరింత కాలం ప్రధానిగా ఉంటారని బీజేపీలో వాదన ఉంది. మోడీ ఎపుడు కావాలనుకుంటే అపుడే రాజకీయాల నుంచి తప్పుకుంటారని కూడా అంటున్నారు. ఇక చూస్తే కనుక బీజేపీకి ఆర్ఎస్ఎస్ కి ఏమైనా గ్యాప్ ఉందా లేదా అన్నది ఈ వ్యాఖ్యల తరువాత జరిగే పరిణామాల బట్టి అర్ధం అవుతుందని కూడా అంటున్నారు.

# విదేశీ మీడియాకు అజిత్ దోవల్ సంచలన సవాల్... ఇది వేరే లెవెల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సీరియస్ గా స్పందించారు. ఇందులో భాగంగా... పాక్ దాడుల్లో భారత్ కు నష్టం కలిగిందని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

అవును... ఆపరేషన్ సిందూర్ భారతదేశానికి గర్వకారణమైన క్షణం అని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రశంసించారు. ఈ సమయంలో పాక్ చేసిన దాడుల్లో భారత్ కు నష్టం జరిగిందనే విదేశీ మీడియా నివేదికలను ఆయన తోసిపుచ్చారు. భారతీయ ఆస్తుల విధ్వంసం గురించి ఒక్క చిత్రాన్ని అయినా, కనీసం పగిలిన గాజు ముక్కనైనా చూపించాలని ఆయన సవాలు చేశారు.

తాజాగా ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో మాట్లాడిన అజిత్ ధోవల్... ఈ ఆపరేషన్ 23 నిమిషాల పాటు జరిగిందని.. సరిహద్దుల సమీపంలోనూ, సరిహద్దుకు దూరంగా పాకిస్తాన్ లోపల సరిగ్గా తొమ్మిది నిర్దేశించిన లక్ష్యాలను భారత సైన్యం ఛేదించిందని అన్నారు. దీనికోసం ఉపయోగించి స్వదేశీ పరిజ్ఞానం విషయంలోనూ తాము ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. భారత సైన్యం జరిపిన దాడుల్లో పాకిస్థాన్ లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు బయటకు వచ్చాయి కానీ.. భారత్ కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు. భారత్ కు చెందిన ఆయుధ స్థావరాలపైనా మన సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే సవాల్ విసిరారు.

ఇదే సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయని చెప్పిన దోవల్... పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా అడ్డుకున్నట్లు తెలిపారు.

కాగా... జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ మద్దతుతో జరిగిన ఉగ్రవాద దాడిలో బైసరన్ లోయలోని 25 మంది పర్యాటకు, ఒక స్థానికుడు మరణించిన సంగతి తెలిసిందే. దీంతో... దీనికి ప్రతీకారంగా మే 7న భారత ఆపరేషన్ సిందూర్ అంటూ ప్రతీకార దాడి చేసింది. 23 నిమిషాల ఈ మెరుపుదాడితో పాక్ లోని ఉగ్రవాదులు వణికిపోయారు. ఈ సమయంలో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థావరాలపై భారత వైమానిక దళం దాడులు చేసింది. వాటిలో బహావల్ పూర్ లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, మురిడ్కేలోని లష్కరే తోయిబా కీలక స్థావరం ఉన్నాయి. ఈ దాడిలో సుమారు 100 మంది వరకూ ఉగ్రవాదులు మరణించినట్లు చెబుతున్నారు! దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ డ్రోన్, క్షిపణి దాడులతో భారత్ పై ఎదురుదాడికి ప్రయత్నించింది. అయితే వాటన్నింటినీ భారతదేశ గతనతల రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పాక్ దాడుల్లో భారత్ కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తోన్న ప్రచారంపై అజిత్ దోవల్ స్పందించారు. పగిలిన గాజు ముక్కైనా చూపించాలని సవాల్ విసిరారు.

# మర్డర్ కి కారణం ఈ వీడియోనేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** గురుగ్రామ్‌లో టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అత్యంత దారుణంగా... ఆమె సొంత తండ్రి దీపక్ యాదవ్ చేతిలోనే మరణించడం ప్రజలను షాక్‌కు గురి చేసింది. ఈ సంఘటన వెనుక అసలు కారణం ఏంటన్న దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నా... తాజాగా వెలుగులోకి వస్తున్న వివరాలు విషాదానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**హత్యకు దారితీసిన 'వీడియో' వివాదం?**

రాధికా ఓ యువకుడితో కలిసి తీసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇంట్లో గొడవలు మొదలయ్యాయని సమాచారం. అదే సమయంలో ఆమె ఎక్కువగా రీల్స్ చేయడం, సోషల్ మీడియాలో ఎక్కువగా సమయాన్ని గడపడం, ఆర్థికంగా స్వతంత్రంగా మారడం తండ్రికి ఇష్టం లేకపోయినట్లు చెబుతున్నారు. ఆ వీడియో ఇంట్లో పరువును దిగజార్చిందని దీపక్ భావించి కుమార్తెపై కోపాన్ని పెంచుకున్నట్టు తెలుస్తోంది. ఇది చివరికి ఈ దారుణానికి దారితీసిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**సంపాదన కాదు.. పరువే ప్రధాన కారణమా?**

రాధిక సంపాదిస్తున్న డబ్బు చూసి అసూయపడ్డ తండ్రే ఆమెను చంపాడన్న వాదన మొదట ప్రచారంలోకి వచ్చింది. కానీ, దీపక్ యాదవ్ నెలకు రూ. 17 లక్షల వరకు సంపాదిస్తున్నాడని, విలాసవంతమైన ఫామ్ హౌస్‌లు, అనేక ఆస్తులు ఉన్నాయన్న నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆర్థిక అంశం కాకుండా, పరువు, వ్యక్తిగత కోపం, కుటుంబంలో ఉన్న భిన్నాభిప్రాయాలే ఈ దారుణ హత్యకు దారి తీసినవని నిపుణులు భావిస్తున్నారు. పితృస్వామ్య భావజాలం, ఆధునిక భావాలున్న యువతి స్వాతంత్ర్యం పట్ల అసహనం ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని పలువురు విశ్లేషిస్తున్నారు.

**హత్య అనంతరం తల్లిదండ్రుల వైఖరి**

హత్య జరిగిన సమయంలో ఇంట్లోనే ఉన్నప్పటికీ.. కుటుంబ సభ్యుల్లో ఎవరూ కూడా తక్షణ స్పందన చూపించలేదు. రాధిక తల్లి మంజు యాదవ్ పోలీసులు ప్రశ్నించగానే జ్వరమొచ్చిందని, తెలియదని చెప్పి నోరు విప్పేందుకు నిరాకరించింది. దీపక్ యాదవ్ మాత్రం తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. అతని వద్ద లైసెన్స్ 32 బోర్ రివాల్వర్ ఉండటం, అలాగే మానసిక స్థితిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. తల్లి మౌనం వెనుక ఉన్న కారణాలు కూడా మిస్టరీగా మారాయి.

**రాష్ట్ర స్థాయి క్రీడాకారిణి.. దారుణాంతం**

రాధికా యాదవ్ రాష్ట్ర స్థాయిలో పలు టోర్నమెంట్లలో మెడల్స్ సాధించిన క్రీడాకారిణి. ఆమె విజయాలు కుటుంబానికి గర్వకారణంగా ఉండే సమయంలో ఇలా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికర విషయం. వంటగదిలో బ్రేక్ ఫాస్ట్ తయారు చేస్తుండగా తండ్రి వెనక నుంచి ఐదు రౌండ్లు కాల్పులు జరపడం ఘటన తీవ్రతను, ఉద్దేశపూర్వకతను స్పష్టం చేస్తుంది. ఆమె క్రీడా రంగంలో సాధించిన విజయాలను చూసి గర్వపడాల్సిన తండ్రే ఇలా అత్యంత దారుణంగా ఆమెను హతమార్చడం అందరినీ కలచివేస్తోంది.

ఇంత ఆర్థికంగా బలమైన కుటుంబంలో, ముద్దుల కూతుర్ని ప్రేమించిన తండ్రి

నుంచి అలాంటి దారుణ చర్య రావడం సమాజాన్ని ఆలోచనలో పడేసింది. ఒక యువతి స్వతంత్రంగా జీవించాలనే కోరికకు అడ్డుగా 'పరువు' అనే భ్రాంతి నిలవడమా? అన్న ప్రశ్న ప్రస్తుతం నలుమూలల నుంచీ వినిపిస్తోంది. ఈ ఘటన మహిళా భద్రత, కుటుంబ వ్యవస్థలో భావోద్వేగాల పాత్రపై సమాజం మళ్ళీ ఆలోచించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక సమాజంలోనూ పరువు పేరుతో జరిగే నేరాలు, ముఖ్యంగా కుటుంబసభ్యుల చేత జరిగే హింసపై తీవ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

# గిల్‌కు వన్డే కెప్టెన్సీ.. రోహిత్ శర్మను తప్పించడానికి కారణం ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ లో మరో సంచలన మార్పు బీసీసీఐ తీసుకోబోతున్నట్టు సమాచారం. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను వన్డేల్లో కూడా సారధ్య బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా వన్డే కెప్టెన్ గా ఉంటున్న రోహిత్ శర్మ స్థానంలో గిల్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోనున్నాడు. రిపోర్ట్స్ ప్రకారం గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇద్దరు జర్నలిస్టులు పోస్టా పోస్ట్ చేయడం గురువారం (జూలై 10) సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీమిండియా తదుపరి ఆడబోయే వన్డే సిరీస్ కు గిల్ టీమిండియా వన్డే కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్ ను అక్టోబర్ లో ఆస్ట్రేలియాపై ఆడనుంది. ఈ సిరీస్ నుంచి గిల్ కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలుస్తుంది. గిల్ భవిష్యత్ కెప్టెన్ గా కితాబులు అందుకుంటున్నాడు. టీ20 ఫార్మాట్ లోనూ ఈ టెస్ట్ కెప్టెన్ కు వైస్ కెప్టెన్సీ ఇవ్వనున్నట్టు సమాచారం. చివరిసారిగా రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్ నుంచి దూరమైన హిట్ మ్యాన్ వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. మూడు ఫార్మాట్ లకు ముగ్గురు కెప్టెన్ లను కొనసాగడం బీసీసీఐ ఆలోచనల్లో లేనట్టు స్పష్టమవుతుంది.

**రోహిత్ తప్పించడానికి కారణం ఇదే!**

రోహిత్ శర్మ ప్రస్తుత వయసు 37 సంవత్సరాలు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రోహిత్ శర్మ ఆడడం దాదాపుగా ఖాయమైంది. ఫిట్ నెస్ లో హిట్ మ్యాన్ కు సమస్యలు ఉన్నాయి. ఇటీవలే ఐపీఎల్ లో సైతం రోహిత్ ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగాడు. దీంతో పాటు ఇప్పటి నుంచే గిల్ కు కెప్టెన్ గా అవకాశమిస్తే 2027 వరల్డ్ కప్ లోపు అనుభవాన్ని సంపాదించుకుంటాడనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని గిల్ కు టెస్ట్, వన్డే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# పంత్ స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా.. ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న లార్డ్స్ టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. తొలి రోజు ఆటలో భాగంగా చేతి వేలికి గాయమైంది. దీంతో పంత్ గాయం కారణంగా గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. బుమ్రా వేసిన 34 ఓవర్ రెండో డెలివరీ పంత్ ఎడమ చేతి వేలికి బలంగా తగిలింది. నొప్పితో విలవిల్లాడడంతో ఫిజియో వచ్చి స్ప్రేను తన చేతి వేలికి చల్లాడు. నొప్పి తగ్గకపోవడంతో పంత్ గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. పంత్ స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపింగ్ చేయడానికి వచ్చాడు. రెండో రోజు పంత్ గాయం నుంచి కోలుకోకపోవడంతో వికెట్ కీపింగ్ చేయడానికి జురెల్ బరిలోకి దిగాడు. పంత్ గాయంపై ఎలాంటి అప్ డేట్ లేదు. రెండో రోజు టీమిండియా బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంత్ బ్యాటింగ్ ఆడకపోతే పరిస్థితి ఏంటి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పంత్ బ్యాటింగ్ చేయలేకపోతే అతని స్థానంలో వికెట్ కీపింగ్ చేస్తున్న ధృవ్ జురెల్ బ్యాటింగ్ చేయవచ్చా అనే ప్రశ్న ఎదురవుతుంది. ఐసీసీ రూల్స్ ప్రకారం పంత్ బ్యాటింగ్ చేయడానికి రాలేకపోతే అతని స్థానంలో జురెల్ బ్యాటింగ్ చేసే అవకాశం లేదు. ఐసీసీ ప్రస్తుత టెస్ట్ రూల్స్ ప్రకారం, ఒక ఆటగాడు కంకషన్ కు గురైనప్పుడు మాత్రమే ప్రత్యామ్నాయం ఆటగాడిని భర్తీ చేయగలడు. పంత్ గాయం అతని చేతికి సంబంధించింది. తలకు సంబంధించినది కాదు. కాబట్టి జురెల్ ఫీల్డింగ్ ప్రత్యామ్నాయం మాత్రమే. అతను కీపింగ్ చేయడానికి మాత్రమే ఉంటుంది. బ్యాటింగ్ చేయడానికి అర్హత లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో పంత్ బ్యాటింగ్ కు రాకపోతే టీమిండియాపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తుంది. సూపర్ ఫామ్ లో ఉన్న పంత్ త్వరగా కోలుకోని బ్యాటింగ్ కు రావాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తొలి టెస్టులో రెండు సెంచరీలు కొట్టి అదరగొట్టిన పంత్ రెండో రెండో ఇన్నింగ్స్ లో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు.

# దమ్ముంటే తిరుగు.. సెంచరీకి ముందు రూట్‌ను భయపెట్టిన జడేజా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ తొలి రోజును అద్భుతంగా ముగించింది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో రూట్ అజేయంగా 99 పరుగులు చేసి ఇంగ్లాండ్ ను పటిష్ట స్థితిలో ఉంచాడు. టీమిండియా బౌలర్లను సమర్ధవంతంగా అడ్డుకున్న రూట్.. 191 బంతుల్లో 9 ఫోర్లతో 99 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. తొలి రోజు ఆట ముగుస్తుందనుకున్న సమయంలో రూట్ సెంచరీ చేసే అవకాశం ఉన్నప్పటికీ.. జడేజా కారణంగా 99 పరుగుల వద్ద ఆగిపోయాడు. సరదాగా జడేజా చేసిన ఈ పని సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తొలి రోజు ఆటలో భాగంగా ఆకాష్ దీప్ తన చివరి ఓవర్ వేశాడు. ఈ ఓవర్ కు ముందు రూట్ 96 తో క్రీజ్ లో ఉన్నాడు. రెండో బంతికి రెండు పరుగులు తీసుకున్న రూట్ 98 పరుగులకు చేరుకున్నాడు. నాలుగో బంతికి థర్డ్ మ్యాన్ వైపు కొట్టి సింగిల్ పూర్తి చేసుకున్నాడు. రెండో పరుగు తీద్దామా.. వద్దా అనే ఆలోచనలో ఉన్నాడు. ఈ సమయంలో జడేజా బంతిని కింద పడేసి రూట్ వైపుగా చూస్తూ రన్ తిరుగు అని సైగలు చేశాడు. రూట్ తిరగాలనుకున్నప్పటికీ రిస్క్ ఎందుకు అని ఆగిపోయాడు. చివరి రెండు బంతులను స్టోక్స్ డిఫెన్స్ ఆడడంతో పరుగులేమీ రాలేదు. జడేజా చేసిన ఈ చిలిపి పనితో రూట్ తొలి రోజు 99 పరుగుల వద్ద నాటౌట్ గా మిగిలిపోయాడు.తొలి రోజు జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే గురువారం మొదలైన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు శుభారంభం లభించింది. జో రూట్ (191 బాల్స్‌లో 9 ఫోర్లతో 99 బ్యాటింగ్), ఒలీ పోప్ (44) రాణించడంతో.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 83 ఓవర్లలో 251/4 స్కోరు చేసింది. రూట్‌తో పాటు బెన్ స్టోక్స్ (39 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. నితీశ్ రెడ్డి రెండు వికెట్లు తీశాడు. బుమ్రా, జడేజాలకు తలో వికెట్ దక్కింది.

# అనుష్క ఫస్ట్ లవ్ అతడే..






టాలీవుడ్‌లో సెన్సిబుల్ పెర్ఫార్మెన్స్, స్ట్రాంగ్ ఫీమేల్ రోల్స్‌తో సత్తా చాటిన నటి అనుష్క శెట్టి. బాహుబలి తర్వాత ఆమె క్రేజ్ దేశవ్యాప్తంగా విస్తరించింది. అంతకుముందే 'అరుంధతి', 'వేదం', 'భాగమతి' వంటి చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనుష్క.. బాహుబలి తర్వాత తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్త వహిస్తోంది. కమర్షియల్ సినిమాలకు దూరంగా ఉండి కంటెంట్‌కి ప్రాధాన్యతనిచ్చే కథలే ఎంచుకుంటోంది.

వాస్తవానికి అనుష్క లాంటి స్టార్ హీరోయిన్, క్రేజ్ ఉన్న సమయంలో వరుస సినిమాలు చేయవచ్చు. కానీ ఆమె మాత్రం స్క్రిప్ట్‌కి న్యాయం చేయగల పాత్రలకే ఓకే చెబుతోంది. అందుకే గత కొన్నేళ్లలో ఆమె చేసిన సినిమాల సంఖ్య తక్కువైనా, ప్రతి ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలిచింది. ఇటీవలే పూర్తయిన 'ఘాటీ' సినిమా కూడా వైవిధ్యభరితమైన కథతో రూపొందినట్లు సమాచారం. ఇది విడుదలకు సిద్ధంగా ఉంది. ఇదిలా ఉండగా, అనుష్క తన వ్యక్తిగత జీవితంలో అరుదుగా స్పందిస్తుంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ లవ్ గురించి చెప్పింది. ఇక ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ఆరో తరగతి చదువుతున్నప్పుడు మా క్లాస్‌లో ఓ బాలుడు వచ్చి నాకు 'ఐ లవ్ యూ' అన్నాడు. అప్పుడు ఆ మాట అర్థం కాకపోయినా, ఏదో కొత్త ఫీలింగ్ కలిగింది. నేనూ సరిగ్గా తెలియకపోయినా 'ఓకే' చెప్పాను. అది చిన్న విషయమే కానీ, ఇప్పటికీ ఆ జ్ఞాపకం మధురంగా మిగిలిపోయింది" అంటూ అనుష్క చెప్పిన ఈ విషయంపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు.

ఈ మాటలతో అనుష్కలోని అమాయకత్వం, నిజాయితీ బయటపడింది. స్టార్ స్టేటస్ ఉన్నప్పటికీ చిన్నప్పటి ప్రేమ జ్ఞాపకాన్ని ఈ విధంగా పంచుకోవడం అభిమానులకు ఆసక్తికరంగా అనిపించింది. "అనుష్క ఎప్పటికీ పాజిటివ్ పర్సనాలిటీ" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటీ' సినిమాపై బాగానే అంచనాలున్నాయి. ఇది ఆమె నటనకు మరో సవాల్‌గా మారనుందని తెలుస్తోంది. గతంలో 'నిశ్శబ్దం'లో మ్యూట్ క్యారెక్టర్‌లో నటించి విమర్శకుల ప్రశంసలు పొందిన అనుష్క, ఈసారి 'ఘాటీ'లో మరో డిఫరెంట్ షేడ్ చూపించబోతున్నట్లు చిత్రబృందం అంటోంది. ఈ సినిమా విడుదల తర్వాత ఆమె తదుపరి ప్రాజెక్ట్‌లు కూడా క్రమంగా ప్రకటించే అవకాశం ఉంది.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com